నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం రూరల్, ఏన్కూర్, వేంసూర్, సత్తుపల్లి రూరల్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 8 పేజీలు





# సకల గుణాధిపతి చంద్రమౌళి

- బహుముఖ దార్శనికుడు
- బహుజన తాత్వికుడు
- బ్లాక్ మార్క్ లేని మిట్టకోల
- మానవీయ మూర్తికి వీడ్కోలు
- ఉద్యోగ విరమణ వృత్తికే.. సేవకు కాదు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ : ఆజాను బహుడు,చూడగానే ఆకట్టుకునే రూపం, పనిలో చురుకుదనం, మాటల్లో సౌమ్యం, పౌరుషానికి ప్రతిరూపం, మానవత్వానికి మరో రూపం, మంచితనానికి అసలు రూపం ఆయనకే సొంతం.భయమెరుగని ధైర్యశాలి,యదార్ధవాది, ముక్కుసూటి మనస్తత్వం, నచ్చిందే చేయడం,వయసుతో సంబంధం లేకుండా ఎవరినైనా సరే ప్రేమగా చిరునవ్వుతో పలకరించే మంచి మనిషి,నిష్కలమైన మనస్తత్వం కలిగిన నిగర్వి, బహుముఖ దర్శనికుడు, బహుజన తాత్వికుడు ఇలా సకల గుణాలను కలబోసిన గుణాధిపతి, నీలాకాశంలో వెన్నెల కురిపించే అందాల చందమామ మన చంద్రమౌళి. చంద్రమౌళి 35 ఏళ్ల ఉద్యోగ ప్రయాణంలో బ్లాక్ మార్క్ లేని సర్వీసుపై "నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం ".

2వ పేజీలో...



# మూత పడనున్న సింగరేణి..?

- తగ్గిపోతున్నా బొగ్గు నిక్షేపాలు
- కుచించుకుపోతున్న కార్మికుల సంఖ్య
- భవిష్యత్తులో మూతపడనున్నా మరికొన్ని గనులు.
- ప్రత్యమ్నయా పనిలో ప్రభుత్వం
- సంస్థ మనుగడే లక్ష్యం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ )-135 సంవత్సరాల అద్భుతమైన చరిత్ర కలిగిన సంస్థ సింగరేణి. అనేక సవాళ్లను ఎదుర్కొని పురోగతిని కొనసాగిస్తోంది సింగరేణి. మూడు తరాల కార్మికుల చెమట బిందువులకు ప్రత్యక్ష నిదర్శనమీ సింగరేణి గనులు. జాతిని వెలిగించడంలో సింగరేణి సహకారం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వందల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టింది. తెచ్చిపెడుతూ ఉంది. వందేళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ బొగ్గు నిల్వలు క్రమంగా తరిగిపోతున్నాయి. ఈ ఏడాది నుంచే సింగరేణి బొగ్గు గనుల మూసివేత కొనసాగుతుంది. రాబోయే 17 ఏళ్లలో సింగరేణి భూగర్బ గనుల సంఖ్య 19కు తగ్గిపోయే అవకాశం ఉంది. మరోవైపు కాలక్రమేణా భూ గర్భగనుల తగ్గుదలు, ఓసీపీలు పెరగడం, యాంత్రీకరణతో కార్మికుల సంఖ్య తగ్గుతోంది. కొత్త కార్మిక చట్టాలు, బొగ్గు గనుల ప్రైవేటీకరణ, కాలుష్య నియంత్రణలో భాగంగా థర్మల్ విద్యుత్ నియంత్రించడం తదితర కారణాలు సింగరేణి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. 2లో



# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం పోలింగ్
- మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం
- మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం
- సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం
- రిక్కాబజార్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి -27: జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. 2లో

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో బూత్ నెంబర్ 22లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. 2లో

# మూత పడనున్న సింగరేణి..?

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలేంటి? కొత్త బ్లాకుల ఏర్పాటుకు యాజమాన్యం ఏం చేయబోతుంది? బొగ్గు ఉత్పత్తితో పాటు ఇతర రంగాలకు సింగరేణిని విస్తరించాలనే ఆలోచన చేస్తుందా?

**సింగరేణి విస్తీర్ణం :**

బొగ్గు ఉత్పత్తిలో మేటిగా ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు నిక్షేపాలు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో బొగ్గు గనులు దొరకడమే కష్టంగా మారిపోనుంది.నిల్వలు నిండుకున్న గనులను మూసివేయాలని యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి సంస్థ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉంది. సంస్థకు 600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 42 మైనింగ్ లీజులు ఉన్నాయి.

**మూతపడనున్న గనులు :**

2 వేల 997 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసే అవకాశం ఉండగా ఇప్పటికే 1,565 మిలియన్ టన్నుల బొగ్గును సింగరేణి వెలికితీసింది. ఇంకా 1,432 మిలియన్ టన్నుల బొగ్గు తీయడానికి ఇరవయ్యేళ్లు పడుతుందని యాజమాన్యం అంచనా వేస్తోంది. కొత్త బొగ్గు బ్లాకులను అన్వేషించి ఉత్పత్తి పెంచాలని కార్మిక సంఘాల నేతలు కోరుతున్నారు.





సింగరేణి సంస్థ మైనింగ్ చేసే 42 బొగ్గు బ్లాకుల్లో 22 భూగర్భ గనులు, 20 ఓపెన్‌కాస్టులు ఉన్నాయి. ఈ ఏడాదిలో నాలుగు భూగర్భ, ఒక ఉపరితల గనులు మూతపడనున్నాయి. ఉద్యోగుల భద్రత ముఖ్యం : 2037 నాటికి మరో 16 గనులు మూతపడతాయని సింగరేణి యాజమాన్యం భావిస్తోంది. గనుల మూసివేతతో కార్మికుల సంఖ్య నానాటికీ తగ్గిపోనుంది. 2014 నాటికి కార్మికుల సంఖ్య 60 వేల పైచిలుకు ఉంటే ప్రస్తుతం వారి సంఖ్య 42 వేలకు పడిపోయింది. 2042 నాటికి కార్మికుల సంఖ్య 35 వేలకు కుచించుకుపోనుందని ఓ అంచనా.ఇల్లందు, మణుగూరు, రామగుండం-1, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల మనుగడ ప్రశ్నార్థకం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. సంస్థను కాపాడి శ్రామికుల ఉపాధి దెబ్బతినకుండా చూడాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి కార్మికుల ఉద్యోగ భద్రత దృష్ట్యా మరిన్ని బొగ్గు బ్లాకులు దక్కించుకోవడం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని యూనియన్ల నేతలు కోరుతున్నారు. సింగరేణి సంస్థను పది కాలాలపాటు బతికించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. సింగరేణి సంస్థలో బొగ్గు నిల్వలు తగ్గిపోతున్న క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. మైనింగ్ రంగంలో విస్తృత అనుభవం ఉన్న సింగరేణి బలోపేతం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైనది. కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్‌స్టన్, యాంటిమోనీ, రీనియం, ఇండియం, లిథియం, గ్రాఫైట్ మైనింగ్‌కు విస్తరించాలనే ప్రణాళికలు చేస్తున్నాం అంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒక సందర్భంలో పేర్కొన్నారు. సింగరేణి తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ఉత్పాదక సంస్థగా, ఆర్థిక శక్తిగా, ఉపాధి కేంద్రంగా ఉంది. సింగరేణి మూతపడితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపడంతో పాటు ఉపాధి, ఉత్పత్తి, ఆర్థిక రంగాలపై ప్రభావం పడనుంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ సింగరేణి సంస్థ మనుగడే లక్ష్యంగా ముందుకు సాగాల్సి ఉంది. అంతే కాకుండా కమ్యూనిస్టు కార్మిక సంఘాలు సైతం సింగరేణి పరి రక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది. కమ్యూనిస్టులు, కార్మిక సంఘా లు సింగరేణి మనుగడ కోసం బొగ్గు వేలం పాటను అడ్డుకునేందుకు మరో విప్లవాత్మక ఆందోళనలకు సిద్దం కావాల్సి ఉంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడిన సింగరేణి పరిరక్షణ అందరి బాధ్యత కావాలి. ఇక్కడ రాజకీయ డ్రామాలకు, తెరచాటు వ్యవహారాలకు తావిస్తే దేశంలో అతిపెద్ద సంస్థ అయిన సింగరేణి కాలగర్భంలో కలిసిపోక తప్పదు.

# సకల గుణాధిపతి చంద్రమౌళి

మొదటి పేజీ తరువాయి



మంచితనం అనేది మనిషి సహజ లక్షణం.అది కొందరికి పుట్టుకతో వస్తుంది.మరికొందరికి పెంపకంలో అలవడుతుంది.ఒక దీపం తో మరో దీపం వెలిగినట్టుగా చూసి కొందరు నేర్చుకుం టారు. ఏదేమైనా మనం చేసిన మంచే మనల్ని కాపాడుతుంది అని చెప్పటానికి ప్రత్యక్ష నిదర్శనమే చంద్రమౌళి జీవితం. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో మిట్టకోల నరసయ్య, సోమక్కలకు జన్మించిన నాలుగో సంతానమే మిట్టకోల చంద్రమౌళి.1989 వ సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంగపేటలో ఏపీపీఎస్ ద్వారా వీడివో గా ప్రభుత్వ ఉద్యోగిగా తన జీవిత ప్రయాణాన్ని మొదలుపెట్టిన చంద్రమౌళి 1998లో హైదరాబాద్ జిల్లా కోటపల్లిలో ఈ.ఓ.ఆర్.డి.గా, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రమోషన్ పొంది విధులు నిర్వహించారు.

**విధి నిర్వహణలో మర్చిపోలేని ఘటన**

చంద్రమౌళి విధి నిర్వహణలో ఎన్నో మర్చిపోలేని ఘటనలు ఉన్న,అందులోనూ మావోయిస్టుల చెరనుంచి చావు అంచులకు వెళ్లిన జంకకుండా త్రుటిలో తప్పించుకున్న సంఘటన తన జీవితాంతం వరకు గుర్తుండిపోతుంది.2000 సంవత్సరంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విది నిర్వహణలో భాగంగా సిరిస అనే గ్రామంలో విధులు నిర్వహిస్తుండగా బ్యాలెట్ బాక్సను ధ్వంసం చేసి,తనని చంపటానికి ప్రయత్నించిన మావోయిస్టుల చెర నుంచి గ్రామస్తులు కాపాడిన తీరు జీవితంలో మర్చిపోలేనిది అని, ప్రభుత్వం ద్వారా తాను కోయ బిడ్డలకు చేసిన సేవలే వారి ఆచారాలను సైతం పక్కనపెట్టి బాలింత గృహంలో తనను దాచిపెట్టి మరి ఆరోజు తన ప్రాణాలను కాపాడారని,ఈరోజు ఇలా ఉన్నాను అంటే తాను చేసిన మంచి పనులు,కోయబిడ్డలు ప్రసాదించిన మరో జీవితమే ఇది అంటుంటారు.

**తృప్తినిచ్చిన ఘటన**

నాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రఘునాథపల్లి లో ఆరున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన తను ఉపాధి హామీ పథకం ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో రఘునాథపల్లిని పైలట్ మండలం గా ఎంచుకొని నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ కొప్పుల రాజు సహకారంతో చేసిన అభివృద్ధితో నేడు అక్కడి రైతుల కోటేశ్వర్లుగా మారటమే కాకుండా ఇప్పటికీ తనతో కుటుంబ సభ్యుడిగా సంబంధం కొనసాగించడం తృప్తినిస్తుందని అంటుంటారు. అంతే కాకుండా దుమ్ముగూడెంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ సమయంలో కలెక్టరేట్లో పడుకొని కోయి బిడ్డలకు పాస్ పుస్తకాలు అందిస్తే వారు తన పట్ల చూపిన ప్రేమ జీవితంలో మర్చిపోలేనిదని చెప్తుంటారు.అదే దుమ్ముగూడెంలో వరదలతో గోదారి 74 అడుగులు ఉప్పొంగి ఉగ్రరూపం దాల్చడంతో కోయ బిడ్డలు నివాసాల రోడ్లపై బోట్లు వేసుకొని ఇప్పటి కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి సహకారంతో వాళ్లకి తోడుగా ఉండి సేవలందిస్తే వాళ్ళు చూపిన ప్రేమ మరుపు రానిది అన్నారు.

**అలంకరించిన పదవులు**

2006-2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీడీవోల అధ్యక్షుడిగా, రాష్ట్ర పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్ గా, తెలంగాణ పద్మశాలి విద్య వంతుల రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమ సాధకుడికిగా తోడుగా ఎన్నో పోరాటాలు చేశారు. నాటి ఉద్యమ సమయంలో ఆ ప్రాంత శాసనసభ్యుడిగా తన పేరుని ప్రతిపాదించి, కుల సమీకరణలో భాగంగా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి నెలకొంది అంటే తెలంగాణ ఉద్యమాములో చంద్రమౌళి పాత్ర అనిర్వచనీయమని అర్థం చేసుకోవచ్చు.

**సామాజిక సేవ కార్యక్రమాలు**

తన తల్లిదండ్రులు అయినా మిట్టకోల సోమక్క నరసయ్య పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి చదువు యొక్క గొప్పతనాన్ని ఎంతోమంది విద్యార్థులకు తెలియజేయడమే కాకుండా తనకు మరో జన్మను ప్రసాదించిన కోయబిడ్డలను కొంతమందిని దత్తత తీసుకొని ఆర్థికంగా సహకరిస్తూ మరి ఎంతో మందికి సేవా కార్యక్రమాలు అతిస్తున్నారు.

**తల్లాడ లో చంద్రమౌళి సేవలు**

2024లో ఎంపీ ఎన్నికల దృష్ట్యా జరిగిన బదిలీలలో భాగంగా తల్లాడ మండల ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన చంద్రమౌళి, మేజర్ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా కూడా తానే కావడంతో సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీదేవి, మేజర్ పంచాయతీ ఈ.వో కొనసాగుతున్న కృష్ణారావుతో కలిసి ఉమ్మడి జిల్లా కూడలి ప్రాంతంగా ఉన్న తల్లాడ రింగును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సాయంత్రం సంధ్య వేళ తల్లాడ రింగ్ రోడ్డుకు చేరితే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది.అంతేకాకుండా గతం ప్రజా పాలనలో మండలాన్ని ప్రథమ భాగంలో నిలపటానికి ఆయన కృషి అమోఘం.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్














మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్‌ట్లు తెలిపారు. జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

# పోలింగ్ కేంద్ర్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్




మొదటి పేజీ తరువాయి

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు.

# పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి డ్రోన్ సర్వేతో మాస్టర్ ప్లాన్





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మున్సిపల్ పరిధిలో డ్రోన్‌తో సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌కు పూజ చేసి సర్వేను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారవుతున్నదని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సాయంతో పాల్వంచ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం పాల్వంచ మున్సిపాలిటీ సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా పాల్వంచ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతుందని, చాల ఏండ్ల కింద రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్వేలో ఉపగ్రహాలు, డ్రోన్ల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ ఆధారం చేసుకుని రాబోయే భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైందన్నారు. పట్టణాల అభివృద్ధి, పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టీ సిపిఓ నెల్లూరి సత్యనారాయణ , పాల్వంచ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్పీడు బ్రేకర్లతో రోడ్డు ప్రమాదాలు నివారించాలి

## ఆర్ అండ్ బి అధికారులకు సూచించిన ఎమ్మెల్యే జారె..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** ఇటీవల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న నేపథ్యంలో రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. గురువారం పాల్వంచ దమ్మపేట ప్రధాన రహదారిలో రోడ్డుపై గుంతలను పూడుస్తున్న సందర్భంగా అటువైపు నుంచి వస్తున్న స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆర్ అండ్ బి అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్లపై తప్పనిసరిగా ప్రమాదాల సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, దేవాలయాలు ఉన్నచోట తప్పనిసరిగా ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే స్థలాలను గుర్తించి రోడ్లపైకి వచ్చిన ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే రహదారులపై స్పీడ్ హంప్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు



**కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్)-** టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం పరిశీలించారు. సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల, పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు ఆయన సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పలుకూడల్లలో శివపార్వతుల కళ్యాణ అన్న ప్రసాద వితరణ







**ఇల్లందు టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)-** మహాశివరాత్రి పండగ జాగారణ సందర్భంగా జాగారం చేసిన శివ భక్తులకు పట్టణంలోని పలుకూడల్లలో శివపార్వతుల కళ్యాణము సందర్భంగా గురువారం అన్నదాన ప్రసాద తీర్థములను ఆలయ కమిటీ వారు పంపిణీ చేశారు.ఇల్లందు చెరువు కట్ట పెద్దమ్మతల్లి శివాలయం గుడిలో రాత్రి జాగారం చేసిన శివ భక్తులకు ఇల్లందు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నదాన తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఉపవాసంతో శివరాత్రి జాగారం చేసిన భక్తుల కోసం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గతంలో వలె మునుముందు కూడా కొనసాగించాలని తన సహాయ సహకారాలు శివయ్య ఆశీస్సులతో అందిస్తానని ఆయన తెలిపారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు సహాయ సహకారాలు అందించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నందుకు ముద్రగడ వంశీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. టీఎస్ ఎన్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావత్ రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు. గూళ్ళ మొగిలి, వెంకటేష్, శ్రీను ,ప్రవీణ్ ,లక్ష్మణ్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉమా గణపతి శివాలయంలో అన్నదాన కార్యక్రమం

ఇల్లందు పట్టణం గాంధీ చౌక్‌లో శ్రీ సీతారామ హిందూ వర్తక గ్రంధాలయం ప్రక్కన నెలకొని ఉన్న పురాతన ఉమా గణపతి శివాలయంలో నిర్వాహకులు రాత్రి 12 గంటలకు శివ కళ్యాణం తో పాటు పార్వతీ పరమేశ్వరుల ను పట్టణంలో ఊరేగింపు జరిపారు. రాత్రి పెళ్లి ఊరేగింపు జరిగిన మరుసటి రోజు ఉదయం గురువారం సాంప్రదాయ ప్రకారం శివపార్వతుల కు సత్యనారాయణ వ్రతం జరిపి అనంతరం అన్నదాన ప్రసాదం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఏలుగూరి మధుబాబు ,చెందా చక్రధర్, గాంధీ సురేష్ ,రామ్ది శంకర్, సుద్దాల మహేష్, నూక ఆనందరావు, ఆర్. రాజేంద్ర ప్రసాద్, కూకట్ల భాస్కర్, టి సుబాబులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ ఆర్ కాలనీలో శివపార్వతుల అన్నదాన ప్రసాద కార్యక్రమం

ఇల్లందు జేకేసిఆర్ క్లబ్బు ప్రక్కన గల ఆర్ఆర్ కాలనీలో మహ శివరాత్రి పండగ సందర్భంగా జరిగిన శివకళ్యాణం జాగరణ కార్య క్రమంలో పాల్గొన్న భక్తులకు అందరికీ గురువారం అన్నా ప్రసాద కార్యక్రమాన్ని ఆర్ఆర్ కాలనీ ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ ,బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేసిన ఉద్యమ నేత ముళ్ళపూడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని రాచూరుపల్లి పంచాయతీ దిబ్బ గూడెం గ్రామంలో ఇటీవల జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మండల కాంగ్రెస్ నాయకులు,ఉద్యమ నేత, సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిచామని పొంగిపోకుండా ఓడామని కుంగిపోకుండా ఓడిన వారు గెలవడానికి ప్రయత్నాలు చేసి గెలిచినవారు ఇంకా స్థాయిని పెంచుకోవడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ జిల్లా సభ్యురాలు సొంగా ఏసు మణి, తంగేళ్ల విశ్వనాథ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తునికి ఆకు సేకరణకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలి

## న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** తునికి ఆకు సేకరణ కొరకు ప్రభుత్వం వెంటనే టెండర్లు నిర్వహించాలని, 50 తునికి ఆకుల కట్టకు రూ5లు చెల్లించాలని కోరుతూ గురువారం ఇల్లందు ఎఫ్ డి ఓ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,గుండాల మాజీ ఎంపీపీ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాలంలో గిరిజన ప్రజలకు జీవనాధారమైన తునికి ఆకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.తక్షణమే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి తునికి ఆకు మోడెం కొట్టించాలని వారు డిమాండ్ చేశారు.లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎఫ్ డి ఓ కార్యాలయంలో



పరిపాలనాధికారి కె.ఎస్.ఎన్.మూర్తి కి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు కొక్కు సారంగపాణి,ఎండి రాసుద్దిన్,కోరం సీతారాములు,బచ్చలి సారయ్య,అరెం నరేష్, బట్టు ప్రసాద్,మోకాళ్ళ రమేష్,ఈసం కృష్ణ,డి. మోహన్ రావు,కల్తి మల్లయ్య,మానాల ఉపేందర్,మల్యాల మల్లేశం,జనగం వాసు,రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం మండలంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 20 మందికి 19 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ ను అమలు చేశారు.

# ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంద్రుగొండ 83వ పోలింగ్ కేంద్రంలో 15 ఓట్లకు గాను 15 ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు లో భాగంగా పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎన్నికల ప్రక్రియను తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, పర్యవేక్షించారు.

# దమ్మపేటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### 92.1.0% ఓట్లు వినియోగించుకున్న పట్టభద్రులు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)-** దమ్మపేటలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద పట్టభద్రులు తమ ఓట్లను వినియోగించుకున్నారు. ఈ బూత్ కు సంబంధించి 75 ఓట్లు ఉండగా 70 ఓట్లు వినియోగించుకోగా 92.1.0% ఓటింగ్ శాతం నమోదయింది. ఈ క్రమంలోనే స్థానిక డిప్యూటీ తహసిల్దార్ వాణి, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరస్వామి పర్యవేక్షణలో పట్టుబద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# కొండంగులబోడు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో ఘనంగా కళ్యాణం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మద్రాస్ తండా గ్రా మ ప ం చా య తీ లో ని కొండంగులబోడు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత కళ్యాణ మహోత్సవం మహాశివరాత్రి జాతర బుధవారం అర్ధరాత్రి రంగరంగ వైభవంగా జరిగింది. మహాశివరాత్రికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మీ దంపతులు, కోరం సురేందర్, ఉమ దంపతులు హాజరై కళ్యాణం జరిపించారు. ఈ ఏడాది కొండంగులబోడు గ్రామంలో భక్తులు తండోపతండాలుగా వచ్చి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొండంగులబోడు ఉద్యోగ సంఘం నుంచి జరుపులా వీరన్న, జరుపుల రాజేందర్, జరుపుల కిషన్, భూక్య శ్రీరామ్, జరుపుల భాస్కర్, భక్తులు పూజలో పాల్గొని హోమం నిర్వహించారు. గురువారం ఉదయం స్వామివారికి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. జాతర వైభవంగా నిర్వహించినందుకు కొండంగులబోడు యూత్ కమిటీ, పోలీస్ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

# మాజీ ఎంఎల్ఏ పూనెం రామచంద్రయ్య సతీమణి మృతి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలం కోయగూడెం గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ పూనెం రామచంద్రయ్య సతీమణి పూనెం పుల్లమ్మ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె పార్థీవ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మాజీ సర్పంచ్ కోరం ఉమా,సురేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ యధళ్ళపల్లి అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు తీవ్ర శోకంలో మునిగిపోయారు.పూనెం రామచంద్రయ్య ప్రజాసేవలో అపారమైన సేవలందించిన గొప్ప నాయకుడిగా పేరుపొందిన వ్యక్తిగా కొనియాడారు.

# జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణి కార్మికులకు సులభతరమైన రెఫరల్

### కృతజ్ఞతలు తెలియజేసిన గోచికొండ సత్యనారాయణ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి మేరకు సింగరేణి కార్మికులకు రెఫరల్ సులభ తరమైందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ అన్నారు. ఇప్పటివరకు సింగరేణి హాస్పిటల్ నుండి హైద్రాబాద్ ఆస్పత్రులకు రెఫరల్ కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగ వలసి వచ్చేదని, అలాంటి ఇబ్బందులు ఏమీ లేకుండా డైరెక్ట్ గా కార్మికుని రిఫర్ చేసే విధానాన్ని అమలుపరచడం ఉన్నట్లు ఆయన తెలిపారరు. అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి లేక అతని బందువుల ఆరోగ్య పరిస్తితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ చేసే సందర్భంలో ఉద్యోగి పనిచేసే చోట నుండి రెఫరల్, ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్లో పేషెంట్ పరిస్థితి విషమంగా మారి ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని సత్యనారాయణ అన్నారు.ఈ పరిస్థితి మారాలని ఈ ఆదునిక కాలంలో కూడా ఇంకా పేపర్ల పై సంతకాలు పెట్టే పరిస్థితి మారాలంటే ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ గ సింగరేణి సీ అండ్ ఎండికి, డైరెక్టర్లకు వివరించి విన్నవించిన కారణంగా ఎట్టకేలకు పేపర్లోతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్ టియుసి పాటుపడుతుందని మరోసారి రుజువైందని గోచికొండ అన్నారు. ఈ సదుపాయం కల్పించడంలో కీలక పాత్ర వహించిన జనక్ ప్రసాద్ కు సింగరేణి సమస్త ఉద్యోగుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు కృజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు







### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మునుగోడు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి

### అశ్వాపురలో100% మణుగూరులో 90. 98 శాతం

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) -** మణుగూరు, అశ్వాపురం మండలాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రెండు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది. అశ్వాపురం, మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదట ఓటింగ్ ను పురుషుల్లో జగ్గారం ప్రధానోపాధ్యాయుడు, రెండో ఓటింగ్ మహిళా ఉపాధ్యాయురాలు ఓట్ హక్కు వినియోగించుకున్నారు.ఎన్నికల నిర్వహణకు సెక్టోరియల్ అధికారిగా అశ్వాపురం ఎంపీ ఓ ముత్యాలరావు పర్యవేక్షణ నిర్వహించారు. శాంతిభద్రలో భాగంగా ఆయా పోలింగ్ కేంద్రాలనుమణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. అశ్వాపురం మండలంలో ఉపాధ్యాయుల 37 ఓట్ల గాను 37 పోలయ్యాయి నూటికి నూరు శాతం పోలింగ్ జరిగింది. మణుగూరు ప్రాంతంలో 122 ఓట్ల గాను 111 ఓట్లను ఉపాధ్యాయులు వినియోగించుకి 90.98 శాతం నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసిల్దార్, స్వర్ణ, సీఐ గూడ అశోక్ రెడ్డి, ఎస్సై తిరుపతిరావు, రెవెన్యూ, ఎంపీడీవో, పోలీస్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం









### భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

### అన్నదానానికి రూ 1లక్ష విరాళం ఇచ్చిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి

### స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులు, ప్రముఖులు

### ఆలయానికి రోడ్డు మార్గం ఏర్పాటు వేయాలి భక్తులు విన్నపం

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కనకగిరి గుట్టలో కన్నుల పండుగగా నిర్వహించారు. మహాశివరాత్రి ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని కనకగిరి గుట్టల్లో కాకతీయ సామ్రాజ్యపు రాజు ప్రతాపరుద్రుడు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఆలయానికి పురోహితులు, గ్రామ పెద్దలు, కలిసి మంగళ తోరణం బంధం నిర్వహించారు. అనంతరం 9 గంటల నుంచి శివలింగానికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి ఆలయ ప్రధాన అర్చకులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కొండపైకి వచ్చిన భక్తులకు మహా అన్నదాన ప్రసాదానికి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రతి సంవత్సరం రూ 1లక్ష విరాళం అందజేస్తున్నారు. ఈ ఆలయం పూర్తిగా అటవీ ప్రాంతంలో ఉండటంతో పాటు రవాణా మార్గం లేకపోవడంతో సుమారు పదివేల మంది భక్తులు కాలినడకన ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన వీరభద్ర స్వామి దేవాలయం ఎంతో ప్రాచుర్యం పొందిందని, ఈ దేవాలయంలో భక్తులు కోనేరులో స్నానం ఆచరించి స్వామివారికి పూజలు నిర్వహిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వాసం అన్నారు. రవాణా మార్గం లేకపోవడంతో ముసలివారు, వికలాంగులు, చిన్నపిల్లలు, వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆలయానికి రవాణా మార్గం ఏర్పాటు చేస్తే ఆలయ అభివృద్ధితోపాటు, కాకతీయులు నిర్మించిన కోటను సైతం పరిరక్షించుకోవడంతోపాటు పర్యాటకులకు కూడా సందర్శించదగ్గ ప్రాంతమన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలయం పై ప్రత్యేక దృష్టి సారించి కనకగిరి గుట్ట పైకి రోడ్డు నిర్మాణం చేపడితే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, తల్లాడ రేంజర్ ఉమా, చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, ద్రోనవెల్లి చలపతిరావు, వెంకటేశ్వర్లు, నరుకుల్ల వాసు, బోగి కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, హోటల్ నాగా, మరకాల రవీందర్, కీసర కిరణ్ రెడ్డి, విష్ణు, జక్కంపూడి శ్రీను, కారం నాగేంద్రబాబు, కారం అన్వేష్, పద్దం వెంకటేష్, మల్లం వెంకటేష్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 27 :**
పట్టణంలో గురువారం కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ లోని బస్ షెల్టర్ వద్ద ఎంపీడీఓ డి చంద్రశేఖర్ ఈ ఓ నందిశెట్టి నాగేశ్వరావు ల ఆధ్వర్యంలో మంచి నీటి చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వారి ఇరువురు అధికారుల తెలిపారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వాహన దారులు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే సదుద్దేశంతో ఈ మంచి నీటి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

## –బోనకల్ లో 100శాతం పోలింగ్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని జోనల్ ఆఫీసర్ కే విజయభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ లు పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా 34 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 16 మంది పురుషులు, 18 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. 100% పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారుల ఆదేశానుసారం ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిచే మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఓటర్లు వడదెబ్బకు గురి కాకుండా ముందస్తుగా ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై మధుబాబు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# మధిరలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

## – సాయంత్రం నాలుగు గంటల వరకు 96.55 శాతం పోలింగ్

## – మండల ఎన్నికల ఇంచార్జ్ రాళ్లబండి రాంబాబు





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మది ,రలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లో ఉన్న వారిని అధికారులు ఓటు వేయటానికి అనుమతించారు. మధిర పోలింగ్ బూత్ నెం. 112 టివిఎం పాఠశాలలో 96.55 శాతం ఓటింగ్ నమోదు అయింది. మొత్తం 203 ఓటర్ల లలో 121మంది పురుషులు ఉపాధ్యాయులు 82 మంది స్త్రీ ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఉదయం ఓటింగు మందకొడిగా సాగి చివర గంటలో పుంజుకుందని మొత్తం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ స్ట్రాంగ్ కు పంపించినట్టు మండల ఎన్నికల ఇంచార్జ్ రాంబాబు తెలిపారు.

# స్వల్ప ఘటనలు మినహా ఖమ్మంలో పోలింగ్ ప్రశాంతం

## -93.03 శాతం పోలింగ్ , -4089 ఓట్లకు 3804 మంది ఓటు హక్కు వినియోగం

## -ఖమ్మం లో మోదీ ఫ్లెక్సీ వివాదం - ఉద్రిక్తత ,-నేతల ప్రచారం పై విమర్శలు











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మంలో స్వల్ప ఉద్రిక్తత - తోపులాట నేతల ప్రచారంపై విమర్శలు ఈసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయా పార్టీల నాయకులు ప్రధాన భూమిక పోషించారు. ఆయా పార్టీల నాయకులు ఎన్నికల ప్రచా రం నిర్వహించడంతో పలుచోట్ల పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది.ఖమ్మం రిక్కా బజార్ పోలింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయ సంఘాల నేతలు టెంట్లు వే సుకొని పోటీ పడి ఓటర్లను ఆకర్శించే ప్రయత్నం చేశారు.బీజేపీ అనుబంధ టీచర్స్ యూనియన్ టెంట్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో పాటు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడం తో యూటిఎఫ్ సంఘ నేతలు తీవ్ర అభ్యంతరం,ఆక్షేపణ తెలిపారు. వెంటనే ఫ్లెక్సీని తొలగించాలని డిమాండ్ చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ, వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత కు దారి తీసింది.దీ ంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజెపి నేతలకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ వినిపించుకోకపోవడం తో బిజెపి పార్టీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని, స్టేషన్ కు తరలించే ప్రయత్నం చేయ గా వారిని పార్టీ నేతలు అడ్డుకుని విడుదల చేయాలని డిమాండ్ చేయ డంతో పోలీసులు బిజెపి నేతలను విడుదల చేయడంతో పరిస్థితి సద్దు మణిగింది. అనంతరం పోలీసుల సూచనతో నరేంద్ర మోడీ ఫ్లెక్సీని, అ భ్యర్థుల ఫోటోలను అక్కడినుంచి తొలగించడంతో పరిస్థితి శాంతించింది.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేతల ప్రచారం

ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ నేతలు తమ పార్టీ అనుబంధ టీచర్స్ యూనియన్ అభ్యర్థుల తరపున ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం గమనార్హం.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఈ పరిస్థితి పల్ల స్వల్ప ఘటనలు చోటు చేసుకున్నాయి.బిజెపి పార్టీ నేతలు సైతం పోలింగ్ కేంద్రం సమీపంలోని ప్రచార టెంట్ ల వద్దకు వచ్చి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేయడంతో పాటు నరేంద్రమోడీకి ఫోటోలు ఏర్పాటు చేయడం వల్ల వివాదానికి దారి తీసింది.జై శ్రీరామ్....నరేంద్ర మోడీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడం తో పాటు తోపులాటకు దారితీసింది.అనంతరం బీజేపీ నేతల అరెస్ట్, తర్వాత వదిలి వేయడం తో వివాదం సద్దుమణిగింది. నేతల ప్రచారం పై విమర్శలు వెళువేత్తాయి.

# కారేపల్లి ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి27) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులో నల్గొండ%-% ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం కారేపల్లిలో ప్రశాంతంగా జరిగింది.మండలంలో 177 ఓట్లకు అధికారులు మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు .177 ఓట్లకు 168 ఓట్లు పోల్కెనాయి.95 శాతం ఓటింగ్ జరిగింద. ఓటింగ్ సరళిని మండల స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు,తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేంధర్ లు పరిశీలించారు .ఉపాధ్యాయ సంఘాల నేతలు తమ అభ్యర్ధి కోసం పోలింగ్ కేంద్ర 100 మీటర్ల దూరంలో శిబిరాలను ఏర్పాటు చేశారు.పోలింగ్ సమీపంలోని దుకాణాలను మూసివేయించారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో బంద్ బస్తును నిర్వహించారు.

# సింగరేణిలో ఘనంగా ముగిసిన బీసీ కాలనీ యూత్ క్రికెట్ మరియు కబడ్డీ టోర్నమెంట్..

## –బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న మేదరి వీర ప్రతాప్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి27) మండల కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా గత రెండు రోజులుగా సింగరేణి బీసీ కా లనీ యూత్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ కబడ్డీ టోర్నమెంట్లు నిన్నటితో ముగిశాయి.ఈ పోటీలలో బీసీ కాలనీ యువకులు వివిధ హోదాలో ఉన్న కాలనీకి చెందిన పెద్దలు,కాలనీ పెద్ద మనుషులు పాల్గొని ఈ ఆట పోటీలను విజయవంతంగా ముగించుకొని శివరాత్రి సందర్భంగా ఈ ఆట పోటీలకు బహుమతుల ధాత అయిన మేదరి టోనీ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం కార్యక్ర మం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ఆట పోటీలలో క్రికెట్లో పాల్గొన్న ప్రతి జట్టుకి ట్రోఫీతో పాటు ప్రైజ్ మనీ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకి ట్రోఫీ ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది.దీని సందర్భంగా ముగింపు కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద మనుషులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కి సహకరించిన దాతగా నిలిచిన మేదర టోనికి కృతజ్ఞతలు తెలుపుతూ.. యువకుల్లో ఉత్సాహం నిలుపుతూ,బీసీ కాలనీలోని ప్రతి కార్యక్రమానికి, పండుగకు, ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటూ కాలనీకి సంబంధించిన అభివృద్ధి పనులకు సైతం అండగా నిలబడుతూ మాలో ఒకడిగా ఉంటున్న టోనీకి ప్రత్యేకమైన అభినందనలు తెలపడం జరిగింది.మేదరి టోనీ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఎన్నో జరుపుకోవాలని మీరు చేసుకుని ప్రతి ఒక్క కార్యక్రమంలో నా సహకారం ఉంటుందని ఈ కాలనీ అభివృద్ధిలో నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో బీసి కాలనీకి కావలసిన అభివృద్ధి పనులన్నీ చేపిస్తానని మాట ఇవ్వడం జరిగింది.మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుడు మేదరి వీర ప్రతాప్ తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి

-పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

-ప్రతి రోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనాలి

-ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహరీ గోడ, తరగతి గదలను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్లి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధత పై చైతన్యపరిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టు పై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు .రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కమనీయం :రమణీయం... వైభవంగా శివపార్వతుల కళ్యాణం

-ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్న లక్ష్మీపురం

-వేడుకలను తన్మయంతో తిలకించిన భక్తులు

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**




వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కళ్యాణం నిర్వహించారు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ లు నిర్వహించారు కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు శాసనసభ్యులు రాందాస్ నాయక్ లలిత దంపతులు ప్రత్యేకపట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చుని ల కళ్యాణం నిర్వహించారు.లోక కళ్యాణం కాంక్షిస్తూ విశ్వశాంతి ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన సకల శుభాలు కలగాలని అర్చక స్వాములు సంకల్ప పటం పఠించారు కళ్యాణ్ ఉత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీ వాసవి నటరాజ మహిళ భజన బృందం నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు ఈ కళ్యాణ వేడుకల్లో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టి పి సి సి కార్యదర్శి నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు దొడ్డ పుల్లయ్య బాలాజీ నాయక్ నూతి వెంకటేశ్వరరావు పొట్లపల్లి నాగేశ్వరరావు మల్లు రామకృష్ణ అడుసుమల్లి గణేష్ పమ్మి అశోక్ ఎడ్లపల్లి వీరయ్య చౌదరి వనజ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మాదవి ప్రయివేట్ వైద్యశాలలో లాప్రో స్కోపి ద్వార చేయు ఆపరేషన్లు

– ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

– మహిళా వైద్యురాలు డాక్టర్ డి మాదవి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 27 :** పట్టణ మండల ప్రజలకు పెనుబల్లి తల్లాడ మండలాల పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త గత 15 సంవత్సరాలుగా కల్లూరు పట్టణంలో ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ వైద్య వృత్తి లో ప్రజలకు మహిళా వైద్యురాలుగా వైద్య రంగంలో అనేక అత్యుత్తమ సేవలు అందిస్తూ హాస్పిటల్లో ప్రజలకు అత్యంత అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చి నూతనంగా చేయు అత్యాదు నిక సేవలు ఈ విదంగా ఉన్నాయని తెలియజేస్తూ మహిళలకు ఉపయోగ పడే విదంగా లాప్రోస్కోపి ద్వారా చేయు ఆపరేషన్లు ట్యూబెక్టమి(పిల్లలు పుట్టకుండా ) ఆపరేషన్లు చేయుటగర్భసంచి లో ఏర్పడిన గడ్డలు, కణుతులు తీసి వేయబడును, సంతాన లేమి గల వారికి ఇన్ఫెర్టిలిటి ట్రీట్మెంట్ చేయబడును అపెండిక్స్ ( 24 గంటల కడుపు నొప్పి ) లాంటి ఆపరేషన్లు, స్త్రీలకు సంబందించిన శాస్త్ర చికిత్సలు ఓపెన్ చెయకుండా సులభతర ఆపరేషన్ లు చేయబడును.ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్మెంట్ ఉద్యోగులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ సదుపాయం కలదు. కావున వైద్య సేవలకు దూరప్రాంతాలకు వెళ్ళే పని లేకుండా అందుబాటులోకి వచ్చిన సదవకాశాన్ని కల్లూరు ఇతర మండలాల ప్రజలు సద్వినియోగ పరచుకొవలసినదిగా పట్టణంలో గల ప్రముఖ మహిళా వైద్య నిపుణులు డాక్టర్ దాసరి మాధవి మీడియాతో తెలిపారు ఇట్టి అవకాశాన్ని కల్లూరు తల్లాడ పెనుబల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# శ్రీ షిరిడి సాయి మందిరంలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

–కనులారా తిలకించిన భక్తులు




**వైరాసూర్యమేజర్ న్యూస్::**
కళ్యాణం కమనీయం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయి నగర్ లో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం లో బుధవారం రాత్రి శివ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది వేదమంత్రాలు భాజా భజంత్రీలు నడుమ ఆదిదంపతుల కల్యాణోత్సవం షిరిడి సాయి మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మందిరంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించారు కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు ప్రత్యేక పట్టు వస్త్రాల సమర్పించారు అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ తాటికొం డాల ఆదిత్య శర్మ శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణం వేడుక విశేషాలను భక్తులకు వివరించారు ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పార్వతీ పరమేశ్వర కళ్యాణం తిలకించి పునీతులయ్యారు అత్యంత వైభవపీతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో 15 మంది జంటలు పీటల మీద కూర్చొని కల్యాణం నిర్వహించారు కళ్యాణ వేడుకల్లో మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు దంపతులు కోశాధికారి లగడపాటి బోసు దంపతులు మాదినేని దుర్గ ప్రసాద్ సునీత దంపతులు నల్లమోతు వెంకటేశ్వరరావు దంపతులు మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు రాయల వాసు రోజా దంపతులు నంబూరి భరత్ భవ్య శ్రీ దంపతులు పాల్గొన్నారు.

# నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం

-ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్య తతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్




ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడివో రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు

-ముఖ్యఅతిథిగా సిడిపిఓ నిర్మలా జ్యోతి

-అంగన్వాడీ టీచర్లు కు వాటర్ బాటిల్స్ పంపిణీ

కల్లూరు ఫిబ్రవరి 27

(సూర్య న్యూస్)




కల్లూరు ప్రాజెక్టు పరిధిలో పేరువంచ సెక్టార్ సూపర్ వైజర్ భవాని ఆధ్వర్యంలో తిరువూరు క్రాస్ రోడ్ అంగన్వాడి సెంటర్ నందు బుధవారం జరిగిన సెక్టార్ మీటింగ్ లో వేసవికాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు తీసుకునే పోషక ఆహారం ,వారు తీసుకునే జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథితులుగా సిడిపిఓ నిర్మలా జ్యోతి,పోషణ అభియాన్ బీసీ హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గర్భిణీ స్త్రీలు,ప్రీ స్కూల్ పిల్లలు బాలింతలు తీసుకునే పోషకాహారం,దాని ఆవశ్యకత గురించి అంగన్వాడీ టీచర్ల కు అవగాహన కల్పించారు.స్కూల్ నిర్వహణలో అలసత్వం వహించొద్దని,సమయపాలన పాటించాలని, ప్రీ స్కూల్ నిర్వహణ బాధ్యతగా నిర్వహించాలని అన్నారు.ఫీడింగ్ సక్రమంగా అధించాలని ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ కి తెలిపారు. ఈ సందర్భంగా తిరువూరు క్రాస్ రోడ్ అంగన్వాడి సెంటర్ టీచర్ ఖమ్మంపాటి రాణి ఎండ తీవ్రత దృష్ట్యా తోటి అంగన్వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన వాటర్ బాటిల్స్ ని సిడిపిఓ, సూపర్ వైజర్ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్స్ కి అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కృషవేణి,శ్రీదేవి,రాజేశ్వరి, తరితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

– 63 ఓట్లకు 60 ఓట్లు పోలింగ్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పెనుబల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్ 115 ని ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలంలోని 63 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 60 మంది ఓటును వినియోగించుకున్నారు. పురుషులు 41మంది, మహిళలు 22 మంది మండల కేంద్రంలోని 115 నంబర్ బూతులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్డీవో, ఎంపీడీవో, తాసిల్దార్, ఎస్సై లు పోలింగ్ బూత్ ని పరిశీలించారు.

# యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

: సత్తుపల్లి రూరల్ సిఐ

ఖమ్మం (సూర్య బ్యూరో):

యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ యం. శ్రీనివాస్ గారు తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షిట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం.శ్రీనివాస్ గారు గురువారం నిందితుడు బోల్లేడు నితిన్ 20 సం, (సత్తుపల్లి) కు జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణకర్, ప్రస్తుత సిఐ మత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్సై వెంకటేశ్ ను APP అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-

లక్ష్మీదేవి పల్లి మండలంలోని పునుకోడు చెలక గ్రామపంచాయతీ పరిధిలో చింతల మేది, మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవనస్థితిగతులను వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకునుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీ రు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిల తో ముచ్చటించి వారి జీవన విధానం స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు...

## -పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు..., కట్టుదిట్టమైన భద్రత చర్యలు...

## - గురువారం పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..







ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినదని, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ లో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పా ట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సురక్షితంగా పటిష్టమైన బందోబస్తు తో స్ట్రాంగ్ రూము లకు సురక్షితంగా తరలించారు . ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహించారు.

# సిరిగిరి కులాయి కుటుంబానికి మాజీ కౌన్సిలర్ పాలకుర్తి పరామర్శ



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

మాజీ సర్పంచ్ సిరిగిరి కులాయి భార్య సిరిగిరి వెంకమ్మ ఇటీవల మరణించారు. ఖమ్మం 21వ డివిజన్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కే .సహదేవరాజు తదితరులు సిరిగిరి కులాయి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన యంయల్సీ అభ్యర్థి పూల రవీందర్



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి కి జరిగిన ఎన్నికల సరళిని యంయల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి పూల రవీందర్ ఖమ్మం లోని రిక్కాబజారుపాఠశాల కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు, వివిధ బూతులలో జరిగిన పోలింగ్ శాతాన్ని ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఎన్నికల శిబిరంలో జరిగిన సమావేశంలో నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ తన గెలుపు ఖాయమైందని,, గెలుపు కొరకు అకుంఠిత దీక్షతో పనిచేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,ఈ సమావేశంలో రాష్ట్ర యస్టీయు అధ్యక్షుడు సదానంద గౌడ్ పాల్గొన్నారు,తన గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన జిల్లా టీపీటీయు అధ్యక్షుడు కొత్తపల్లి గురుప్రసాద్,, జిల్లా యస్టీయు అధ్యక్షుడు ఖరామత్ అలీ,, జిల్లా కార్యదర్శి సైదా, ఉపాధ్యక్షులు పుట్టా శ్రీనివాస్, నాయకులు గడల వెంకటరామారావు,జమాల్, అబ్రహం,అరుణాకర్,పడిగల రవి,పందిరి రమేష్, చెరుకుపల్లి మురళి పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-

మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలతో ముస్తాబు చేసి పల్లకిలో ఊరేగించుకుంటూ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. కళ్యాణ తంతును శాస్త్రోక్తంగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ జరిపించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు అందజేశారు. కన్యాదాతలుగా తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఈదరి జగదీశ్వరి దంపతులు, జిల్లా విద్యుత్ ట్రాన్స్కో ఆఫీసర్ మహేందర్, కొత్తగూడెం ఎస్డిపిఓ అబ్దుల్ రహమాన్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహరించారు. స్వామివారి కళ్యాణాన్ని వేల సంఖ్యలో భక్తులు తిలకించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ సిబ్బంది మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన ఉపాధ్యాయులు

## -93.22 శాతం ఓటింగ్ నమోదు

## -ఎన్నికల తీరును పర్యవేక్షించిన తహశీల్దార్ స్వాతి బిందు




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -

వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గురువారం మండల ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 89వ పోలింగ్ స్టేషన్ లో 59 మంది ఓటర్లకు గాను 55 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 93.22 శాతం ఓటింగ్ నమోదు అయింది.మండల తహశీల్దార్ స్వాతి బిందు పోలింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన వసతులు, ఎన్నికలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బాదావత్ రవి పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను పరిశీలించారు.

# ఆత్మ లింగేశ్వర ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-

పట్టణ పరిధిలోని చారిత్రిక ప్రాశస్త్యం కలిగిన చింతలచెరువు శ్రీ ఆత్మ లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం మహాశివరాత్రి పర్వది నాన వేలాది మంది భక్తుల శివనామ స్మరణ తో ఘనంగా జరిగింది. శివరాత్రి ఉదయాన్నుంచే భక్తులు ఆలయంలో ప్రదక్షిణలు చేస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు కమిటీ వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి రాత్రి కళ్యాణోత్స వంలో భక్తుల హర హర మహాదేవ శంభో శంకర అంటూ చేసిన జయ జయ నినాదాలు ప్రాంగణమంతా పెద్ద రెల్లి పోయింది. ఈ కార్యక్రమంలో ఆత్మలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు ,మహిళ వాలంటీర్స్, కమిటీ సభ్యులు పాల్గొని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

# ఏపిఎం మహిళా వీ వో ల పై అసభ్య పదజాలం మానుకోవాలి

**– కల్లూరు ఆర్డీవోకు ఏఐటీయూసీ సభ్యులు వినతి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 27 :**



బ్యాంకు లింకేజీ పేరుతో వివోఏ లను అసభ్య పదజాలంతో దూషిస్తున్న కల్లూరు మండలం ఏపీఎంపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కల్లూరి ఆర్డీవో కు వివోఏ లు ఫిర్యాదు చేశారు ఈ సందర్భ ంగా ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాని ఉద్దేశించి ఏఐట ి యుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లా డుతూ పనులు ఏమైనా ఉంటే చెప్పి చేయించుకోవాలి కానీ మహిళలని కూడా చూడకుండా అసభ్యమైన పదజాలంతో దూషిస్తున్న ఏపీఎం తీరును మార్చుకోవాలన్నారు. వాస్తవానికి పల్లెటూరులో పనులు లేనం దున డ్వాక్రా మహిళలు రెండవసారి లోన్లు తీసుకోవడానికి సముఖంగా లేరని అందువలనే బ్యాంకు లింకేజీ విషయంలో టార్గెట్లు పూర్తి కాలేదు అన్నారు. రెండు సంవత్సరాల క్రితం రూ,10 లక్షల నుండి రూ , 20 లక్షల వరకు లోను తీసుకున్న గ్రూపుల సభ్యులలో మరలా లోన్లు తీసుకోవాలంటే అది ఎలా సాధ్యమో అధికారులు వివరించాలన్నారు. గ్రూపులోని ఒక సభ్యురాలు నెలకు రూ, 3000 రూపాయల లోను బకాయిలను, రూ,2000 రూపాయల శ్రీనిధి బకాయిలను నెలవారీ కిస్తీగా చెల్లిస్తున్నారని,తీసుకొని తీర్చే పరిస్థితి లేనందున వారు మరొకసారి లోన్లు తీసుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ విషయంలో వివో ఏలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నప్పటికిని టార్గెట్లు పూర్తి కావడం లేదంటూ వారిని అసభ్యకరమైన మాటలతో తీవ్ర ఒత్తిడికి గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. లోన్లను తిరిగి కట్టడానికి కావలసిన ఆర్థిక పరిపుష్టిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని దాని కొరకు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించాలన్నారు. కల్లూరూ మండలానికి చెందిన ఏపీఎంను నియమించడం కారణంగా నన్ను ఎవరు ఏమి చేయలేరని ఎమ్మెల్యే నుండి పిడి వరకు అందరూ నేను చెప్పినట్లే వింటారని మీరు ఎవరికి ఫిర్యాదు చేసిన నన్ను ఏమీ చేయలేరంటూ ఆయన మాట్లాడుతున్నారని కనుక పై అధికారులు సంబంధిత ఏపిఎం ను ఈ మండలం నుండి బదిలీ చేయాలని ఆయన ఆర్డీవోని కోరినట్లు తెలియజేశారు. వివోఏ లను ఇబ్బంది పెడితే ఏఐటీయూసీగా తాము చూస్తూ ఊరుకోపోమన్నారు. అనంతరం ఏపీఎంపై ఫిర్యాదు కాగితాన్ని ఆర్డీవో కు అందించారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర విఓఏల సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ వేము నాగమణి, కో – కన్వీనర్ అరుణ, నాయకురాలు దేవమని రజిత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నరికిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**–గ్రామపంచాయతీ కార్యాలయంలో చెట్లు నరకడంపై గ్రామస్తుల ఆగ్రహం**

**–పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి రాజు**



గుర్తుతెలియని వ్యక్తులు నరికిన చెట్టు



చెట్లు నరకడంతో బోసిపోయిన పంచాయతీ కార్యాలయం



**కల్లూరు ఫిబ్రవరి27(సూర్య న్యూస్):**

ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో గ్రామాల్లో ,పట్నాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటుంది. అయితే కొందరు అక్రమార్కులు అధికార మదంతో మమ్మల్ని ఎవరేమి చేస్తారు అనే అహంకారంతో ఉన్న చెట్లని నరకడం గ్రామస్థులకు తీవ్ర ఆగ్రహానికి లోను చేస్తుంది. ఏకంగా ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలా జరగటం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇది గ్రామమేనా... ఎవరి ఇష్టానుసారంగా వారు ఇష్టం వచ్చినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. ఏంటని అడిగే వారు అనే చర్చ గ్రామంలో మొదలైంది. ఈ సంఘటన పేరువంచ గ్రామ పంచాయతీ లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలో పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు కొందరు 30 సంవత్సరాల నాలుగు పెద్ద పెద్ద చెట్లను నరికి ఎత్తుకుపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో మొక్కలు నాటిస్తుంటే ఉన్న మొక్కలు నరకటం ఏమిటని గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర రవీందర్ రెడ్డి ,మెంతుల అనిల్ ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏ సభా,సమావేశంలు పెట్టుకున్న చక్కటి నీడ నిచ్చే చెట్లు ఉండటం చాలా సంతోషం.కాసులకు కక్కుర్తి పడి ఆ సంతోషం వద్దనుకున్నారు ప్రబుద్ధులు. ఏకంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే మొక్కలు నరక డం పై గ్రామస్తులందరూ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైతే చెట్లలను నరికారో దాని వెనుకున్న సూత్రధారులు ఎంతటి వారైనా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎందుకు నరకాల్సి వచ్చింది? ఎవరి ప్రమేయంతో నరికారు? దీని వెనక ఎవరున్నారు? అన్న దానిపై గ్రామస్తులు ఆరాతీస్తున్నారు. గ్రామ నడిబొ డ్డున పట్టపగలే గ్రామపంచాయతీలో ఇలాంటి చట్టవ్యతిరేకమైన



గ్రామపంచాయతీ కార్యదర్శి కందాల రాజు



నరికిన చెట్లను చూపిస్తున్న గ్రామస్తులు

పనులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఏమైనా చేయటానికి వెనకాడరని, దీన్ని మొగ్గలోనే తుంచి వేయాలని ఆలోచనతో గ్రామస్తులు అందరూ కూడా నడుం బిగించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడు ఇలాంటివి జరగలేదని, దీనికి అడ్డుకట్ట వేయకపోతే అడ్డ అదుపు లేకుండా కొత్త సాంప్రదాయానికి తెర తీసే అవకాశం ఉందని తీవ్రంగా మండిపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఒకరు ముగ్గు వెంకటాపురం నకు చెందిన వారని, ఒకరు ముత్తగూడెం నకు చెందిన వ్యక్తి చెట్లను నరికినట్లు తెలిపారు. అయితే వీరు ఎవరు చెప్పితే నరికారో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే నిజ నిజాలు బయటపడే అవకాశం ఉన్నట్టు గ్రామస్తులు చెప్పారు.

**గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు ను వివరణ కోరగా...**

గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న చెట్ల కొమ్మలు రామాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి,పంచాయతీ పక్కనున్న గంగుల సీతారావమ్మ ఇంటి పైకి వెళ్ళిన కొమ్మలను తొలగించాలని వారు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని.ఈ నెల 20న మా సిబ్బందితో దగ్గర ఉండి అడ్డుగా వచ్చిన కొమ్మలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈనెల 21వ తేదీన నేను సెలవులో ఉండగా, మాకు తెలియకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి వాటిని ఎత్తుకెళ్లినారు. మరుసటి రోజు నేను ఆఫీసుకు వచ్చి చూడగా చెట్లు పూర్తిగా తొలగించబడిన విషయం మా సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయంపై ఎంపీడీవో కు సమాచారం ఇవ్వడంతో వారి ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ 22 న ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరానని అన్నారు.

# (కోయ జాతి)ఆదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

**– తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 27)మండల కేంద్రంలో విల ేకర్ల సమావేశంలో అదివాసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడు ందెబ్బ )జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా కమిటీ సమావేశం తుడుండెబ్బ కార్యా లయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా భూ సమస్యలు, ఆదివా సీలపై జరుగుతున్న దాడులపై చర్చించినారు,అనంతరం జిల్లా అధ్యక ్షులు బచ్చలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1/70 పెసా చట్టం 5వ షెడూ ్యల్లో నూరు శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు, అటవీ హక్కుల చట్టం అమలు ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఏప్రిల్ 7,8,9 న తుడు ందెబ్బ రాష్ట్ర మహా సభలు కోమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో జరగనున్నట్లు తెలిపారు.ఈ సభకు జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్,జిల్లా ప్రచార కార్యదర్శి దోమల రవి, మండల కార్యదర్శి ఈసం భాస్కర్, నాయకులు కల్తీ పాండు, గలిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న మరో కారు... ఒకరికి తీవ్ర గాయాలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





ఆగి ఉన్న కారును మరో కారు వెనక నుండి ఢీకొన డంతో ఒకరికి తీవ్రంగా గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా టెంపుల్ ఎదుట గురువారం తెల్లవారు జామ ున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆగి ఉన్న కారులో ఖమ్మం, మహబూబాబాద్ రఘునా థపాలెం లకు చెందిన ఐదుగురు వ్యక్తులు శివరాత్రి పండుగ సందర్భంగా ఏపీ రాష్ట్రంలోని కోటప్పకొండ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి బోనకల్ సాయిబాబా టెంపుల్ వద్ద ఖాళీ స్థలంలో కారును ప్రక్కన పెట్టి నిద్రపోతున్నారు. తెల్లవారుజామున సుమారు 5 గంటల సమీపంలో ఖమ్మం నుండి బోనకల్ వైపు వస్తున్న మరో కారు సాయిబాబా టెంపుల్ మూలమలుపు వద్ద అదుపుతప్పి వెనకనుండి మరో కారుని బలంగా ఢీకొట్టడంతో ఆ కారు సుమారు 20 మీటర్లు దూరం వరకు రోడ్డుకు అడ్డంగా తిరిగింది. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఢీకొట్టిన కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆ కారులో ఎయిర్ బెలూన్ లు ఓపెన్ కావడంతో ఆ కారులోని వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆగి ఉన్న కారులో ఉన్నవారు డోర్లు తెలుసుకొని బయటపడడంతో మహబూబాబాద్ కు చెందిన కొవ్వలూరు వినయ్ కు తీవ్ర గాయాలు కాగా, రఘునాధపాలెం కు చెందిన అల్లిక రామలింగేశ్వర కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే 108 సిబ్బంది కోట భానుసాహన్, కాలసాని వెంకట్రావు లు సంఘటన స్థలాన్ని చేరుకొని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్సను అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద సంఘటన వివరాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కామేపల్లిలో 95.29 శాతం నమోదు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో కామేపల్లి కేంద్రంలో మొత్తం 85 మంది ఓటర్ల కు గాను 81 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ సిబ్బంది వస్తే ఏర్పాటు చేశారు. 95. 29 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తాసిల్దార్ సీట్స్ సుధాకర్. ఎంపీడీవో జి రవీందర్ తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించిన సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు

## మండలంలో 93 శాతం పోలింగ్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన పోలింగ్ మండలం లో ప్రశాంతంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన పోలింగ్ ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. మొత్తం 55 ఓట్లు కు గాను, 51 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 34 మంది పురుషులు,17 మంది మహిళలు ఉన్నారు. మరొక నలుగురు ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకోలేదు. ఓటు హక్కు వినియోగించుకోని ఉపాధ్యాయులలో ముగ్గురు పురుషులు,ఒక మహిళ ఉన్నారు. నేలకొండపల్లి మండలం లోని పోలింగ్ కేంద్రంలో 93 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద బీజేపీ,సీపీఎం,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓటర్ల ను కలిసి ఓట్లు అడిగారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.. సూరేపలి జానరత్నం పర్సీదీన్, మెయినుదీన్,తొగాటి నాగచారీ.బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, నరసింహారావు,గేల్లా చక్రపాణి,కృష్ణారావు, నాగసాయి,కందరబోయిన గోపి,కొండ హర్ష,వెంకటేష్ పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో బీహార్ హమాలీ మృతి





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఓ రైస్ మిల్లులు బీహార్ కు చెందిన హమాలీ అనుమానస్పద స్థితిలో అమృతి చెందాడు... స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి సమీపం లోని పద్మావతి శ్రీనివాస్ బాయిల్ రైస్ మిల్లులో బీహార్ కు చెందిన హమాలీ మహమ్మాద్ ఇంతియాజ్ (51) గురువారం మృతి చెందాడు.బీహార్ కు చెందిన ఇంతియాజ్ గత కొంత కాలంగా మిల్లులో హమాలీ పనులు చేస్తున్నాడు.గురువారం తెల్లవారు జామున చూడగా..చనిపోయి ఉన్నాడు.మిల్లులోని వడ్ల ను స్టోర్ చేసే డ్రయర్ పై నుంచి కింద పడి చనిపోయినట్లు తెలుస్తుంది.కాగా అంత ఎతైనా డ్రయర్ ను ఎందుకు ఎక్కాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది.మిల్లు ఆడుతున్న సమయంలో కాకుండా రాత్రి సమయంలో మిల్లుకు ఎందుకు వచ్చాడు అనే విషయం తెలియాల్సి ఉంది.మృతి పై మిల్లు యాజమానులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద బిజెపి శ్రేణుల ఓట్ల అభ్యర్థన

### -బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి

### -ప్రధాని మోడీపై విమర్శలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం నల్గొండ వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని విస్తృతంగా ఓటును అభ్యర్థించడం జరిగింది.ఖమ్మం నగరంలోని పోలింగ్ కేంద్రాల వద్దకు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ చేరుకొని నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఓటును అభ్యర్థిస్తున్న క్రమంలో టి.ఎస్ యు.టి.ఎఫ్ యూనియన్ కు చెందిన కొందరు నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ పై విమర్శలు చేస్తూ అభ్యంతరకరంగా మాట్లాడటంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. అక్కడే ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ విధంగా మీరు మాట్లాడటం సరియింది కాదని ఇది మంచి పద్ధతి కాదని నరేంద్ర మోడీ కి వెంటనే మీరు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా బిజెపి నాయకులకు సిపిఎం నాయకులకు మధ్య తోపులాట జరిగి టెంట్లు కూలిపోయాయి. అక్కడకు చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, సిపిఎం పార్టీకి సంబంధించిన టి. ఎస్ .యు.టి.ఎఫ్ నాయకులు పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ పోలీసులు కేవలం భారతీయ జనతా పార్టీ నాయకుల శిబిరం వద్దకు మాత్రమే వచ్చి పదే పదే ఫ్లెక్సీలు తొలగించడం, అక్కడ నుండి వెళ్లిపోవాలి అని చెప్పటం ఎంతవరకు సమంజసం అని, అందరినీ సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్యను పోలీసులు స్టేషన్ కు తరలించే ప్రయత్నం చేయగా అక్రమంగా బిజెపి నాయకులను ఎందుకు స్టేషన్ కు తరలిస్తున్నారని స్టేషన్ కు తరలించవలసి వస్తే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నటువంటి అందరిని తరలించాలని గల్లా సత్యనారాయణ డిమాండ్ చేశారు.వెంటనే పోలీసులు అల్లిక ను విడిచి పెట్టడంతో ఉద్రిక్తత సద్దుయనిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ చాడా శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, వేల్పుల సుధాకర్, ఖమ్మం ఎడ్యుకేషన్ సెల్ జిల్లా కన్వీనర్ ఆచంట కోటి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లారావు గౌడ్,ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు గడీల నరేష్, టూ టౌన్ అధ్యక్షులు వెంకట నారాయణ యాదవ్, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, త్రీ టౌన్ అధ్యక్షులు కొనతం లక్ష్మీనారాయణ గుప్తా, జిల్లా నాయకులు పిల్లలమర్రి వెంకట్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి దీకొండ శ్యామ్, త్రీ టౌన్ ప్రధాన కార్యదర్శి శాసనాల సాయిరాం, మహిళా నాయకులు నీలిమ, నాగమణి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రేగన్ ప్రతాప్, పసుమర్తి సతీష్, కొప్పు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

### – మార్చి 1వ తారీకున ప్రతి గ్రామ మండల జిల్లా కేంద్రాల్లో అమరవీరుల వారోత్సవాలు

### -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

ఎస్సి వర్గీకరణ ఉద్యమ పోరాటం లో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మార్చి నెల 1 వ తేదిన అన్ని గ్రామాలు ,మండల,జిల్లా కేంద్రాల్లో అమర వీరుల వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్ల చెర్వు కృష్ణ బాబు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేటజిల్లా హుజూర్నగర్ నియోజ కవర్గం మేళ్లచెరువు మండలంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన బోయ కిరణ్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమ ంలో పాల్గొని మాట్లాడుతున్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాదిగ దండోరా వ్యవస్థాపకుల్లో ఒకరైన జన్ను కనకరాజు మాదిగ అన్న నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల ఉద్యమ చరిత్రలో నిరంతరం మాదిగ జాతి పక్షాన విరోచిత పోరాటం చేస్తూ జాతి ఐక్యత కోసం కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం దండోరా ఉద్యమంలో మాదిగ మాదిగ ఉప కులాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించిన జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఫలాలు భవిష్యత్ తరాలకు అందించటానికి ఎన్నో పోరాటాల ఫలితమే ఎస్సీవర్గీకరణ ఏర్పాటలో భాగస్వామ్యం అయినందుకు మనందరం జాతికి రుణపడి ఉండాలని అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు మీ త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నమని, తెలియజేస్తూ మాదిగ మృత వీరులకు జోహార్లు అర్పిస్తూన్నా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరాఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న రాష్ట్ర కార్యదర్శి సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ పిడమర్తి వెంకటనారాయణ మాదిగ కొమ్ము పెద్దరామయ్య మాదిగ అశోక్ మాదిగ పాల్గొన్నారు

## చేతి పంపులకు మరమ్మత్తులు

### – వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

బోనకల్, సూర్య మేజర్ న్యూస్):

వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోనకల్ గ్రామంలో పంచాయతీ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టారు. గ్రామంలో గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి గురువారం చేతిపంపులకు మరమ్మతులకు పనులు ముమ్మరంగా నిర్వహించారు. చేతి పంపుల మరమ్మతులు పనులను ఎంపీడీవో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణకుమారి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపతిగా పరమేశ్వరుడి దర్శనం

**-కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణం, - తిలకించి తరించిన భక్తజనం**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

నీలాద్రి పుణ్యక్షేత్రంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభోగంగా భక్తులకు కన్నుల పండుగగా పురోహితుల వేదమంత్రాలతో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెనుబల్లి మండలంలో గల శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. పెనుబల్లి మండలంలోని నీలాద్రీశ్వర ఆలయం, మర్లకుంట, వి ఎం బంజర్, పెనుబల్లి, లింగగూడెం, గంగదేవిపాడు గ్రామాలలో గల శివాలయాలలో తెల్లవారుజామున 4 గంటల నుండి శివయ్యకు మహాన్యాస అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు శివాలయాలకు చేరుకొని స్వామివారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. నీలాద్రిలో రాత్రి 10 గంటలకు జరిగిన బాలా త్రిపురా సుందరి సమేత నీలాద్రీశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. విద్యుత్ కాంతి దీపాలలో స్వర్ణ మకుట సుందర రూప దారుడై పార్వతీపతిగా పరమశివుడు భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామివారి కళ్యాణాన్ని తిలగించేందుకు భక్తులు భారీగా హాజరై జాగారం చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 14 అడుగుల శివలింగమునకు బ్రహ్మశ్రీ బోధనపు విజయకుమార్ గురువర్యులు ఆస్ట్రాలజీ తిరుపతిచే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 2 లక్షల 25 వేల నేపాల్ రుద్రాక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించి రుద్రాక్షలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 150 ఏళ్ల చరిత్ర గల కాకతీయుల నాటి పురాతన దేవాలయం నీలాద్రి కొండల్లో కొలువైన శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారి దర్శించుకునేందుకు ఖమ్మం జిల్లా ఎం పీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజలందరూ స్వామివారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులకు ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, దేవాదాయ మేనేజర్ పాకాల వెంకటరమణ, ఆలయ కమిటీ డైరెక్టర్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి

**-వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టితో భోధన,-గురుకులాల ప్రవేశాలకు 97 శాతం మంది పరీక్షకు హాజరైయ్యారు**

**-విద్యార్థులకు అందించే మెనూ అమలు చేయటంలో రాజీపడేది లేదు,-గురుకులాల సంస్థ జోనల్ ఆఫీసర్ స్వరూపరాణి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గురుకులాలలో పది, ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు గురుకులాల జోనల్ ఆఫీసర్ కె.స్వరూపరాణి తెలిపారు .నేలకొండపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను గురువారం సందర్శించారు.తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామార్థ్యం ను తెలుసుకున్నారు.వంట గదిలోకి వెళ్లి వంటలను తనిఖీ చేశారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. వంటలు ఎలా ఉన్నాయి... రుచికరమైన వంటలు అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులు ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...భద్రాది జోన్ లో మొత్తం ఐదు జిల్లాల్లో మొతం 19.300 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. గదిలో 6 మార్కులకు గాను 550 మార్కులకు పైగా వచ్చే విధంగా విద్యార్థులను సిద్ధం చేసినట్లు తెలిపారు. సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయుల ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రత్యేకమైన ఫ్రూట్స్ ను అందిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు మంచి స్పందన లభించిందని అన్నారు. జోనల్ పరిధిలో మొత్తం 25,318 మంది విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 97% మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.గురుకులాల ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలని...

విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు గురుకులాల ఉపాధ్యాయులు స్వయంగా ఫోన్ చేసి పరీక్షలకు హాజరుకావాలని సమయం కేంద్రాలు ఇతర వ్యవహారాలను వివరించినట్లు తెలిపారు. దీనివలన 97% మంది విద్యార్థులకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం పద్మావతి సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుబ్బగుర్తి పరిధిలో విద్యుత్ సప్లై బందు..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలో గుబ్బగుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్తు సప్లై నీ తాత్కాలికంగా బం ధ చేస్తున్నట్లు ఏ ఈ కాశీమల్ల.రాజారత్నం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ స్టేషన్ పరిధిలోని మరమ్మత్తులు,జంగిల్ తొలగించుటకు గాను ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు సప్లై నీ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.తదుపరి యదావిధిగా వుంటుందన్నారు.గృహ,వ్యవసాయ వినియోగదారులు, సహకరించాలని కోరారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం లోని ఎస్సీ, బీసీ కాలనీ లో విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం ఏర్పాటు చేశారు.నేలకొండపల్లి ఏఈ కె.రామారావు చొరవ తీసుకుని ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెల్లి సమస్య ను వివరించారు.ఈ మేరకు ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారు. కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒండు కాలనీలకు ఒకే ట్రాన్స్ ఫార్మర్ కావటంతో వివిధ సమస్యలు వచ్చేయి అన్నారు.కానీ కొత్త ట్రాన్స్ ఫార్మర్ తో కాలనీలో విద్యుత్ సమస్య ఉండదని అన్నారు.విద్యుత్ లో అంతరాయం లేకుండా నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, అసిస్టెంట్ లైన్మేన్ సురేష్ బాబు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 59 ఓట్లు ఉండగా 93. 22 % నమోదు కాగా పురుషులు 31, స్త్రీలు 24 మంది , మొత్తం 55 మంది ఓట్లు వేసినట్లు తాసిల్దార్ ఉషా శారద గురువారం తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై వెం కటేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఏం ఎల్ సి ఎన్నికలు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఏం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ప్రాదేశిక ఉపాధ్యాయ ఎన్నికలు గాను మండలంలో 66 మందికి ఓటర్లు ఉండగా 60మంది తమ ఓటును వినియోగించుకున్నారు.ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 4 వరకు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు 70శాతం పోలైనాయి చివరి క్షణంలో ఒకరు ఓటును వినియోగించుకోగా మొత్తం 66 మందికి గాను 60 మంది మాత్రమే తమ ఓటును వినియోగించుకున్నారు.వివిధ సంఘాల వారు తమ అభ్యర్థుల కోసం క్యాంపెనింగ్ చేస్తూ జాబితాలను పరిశీలించుకున్నారు.ఈ ఎన్నికలను ఎంపీడీఓ రోజా రాణి పర్యవేక్షించారు.

## భద్రాచలంలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయుల ఎన్నికలు





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణరాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు భద్రాచలం మండల కేంద్రంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో ఉన్న గర్ల్స్ హై స్కూల్ ఉన్నత పాఠశాల యందు ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగిన ఎన్నికల పోలింగ్ సరళి నేపథ్యంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 2022 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉన్నారు.ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా భద్రాచలం మండల వ్యాప్తంగా250 మంది ఓటు కలిగి ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ క్రమంలో 250 మంది ఉన్న ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు ల ప్రాబల్య ప్రాంతమైన భద్రాచలం మండల కేంద్రంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల పోలింగ్ ముగిచే వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 163 సెక్షన్ అమల్లో ఉంటుందని భద్రాద్రి ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు.జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చెర్ల మూడు పోలింగ్ స్టేషన్లకు పటిష్టమైన బందోబస్తు తో ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.ఎన్నికల జోనల్ ఆఫీసర్గా దుమ్ముగూడెం ఎంపీఓ, రూట్ ఆఫీసర్గా బుద్ధ నరసింహారావు కొనసాగారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 2022 ఓటర్లుగా ఉండగా సాయంత్రం 5 గంటల వరకు 1859 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనగా 91.94% శాతం నమోదు అయిందని, ఇందులో పురుషులు 973 స్త్రీలు 886 మంది ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో ఉన్నారని ఎన్నికల అధికారి తెలిపారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్లోపదవి విరమణ పొందిన ఉద్యోగులను ప్రాజెక్ట్ మేనేజర్ గురువారం సన్మానించారు. వెంకట.సూర్యనారాయణ రాజు, కుప్పల. శ్రీను లు ఎ.గ్రేడ్ ఎలక్ట్రిషన్లుగా పనిచేసిన వీరిని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో కార్యాలయం ప్రాజెక్ట్ ఆవరణలో మేనేజర్ పూలమాల ,శాలువలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసారు.అనంతరం మేనేజర్ మాట్లాడారు. ఎలక్ట్రిషన్స్ గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో స్నేహపూర్వకంగాఅందరి మన్నలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరు పదవీ విరమణ పొందుతారని, వారి జీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సహోరాబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగశేషు, పిట్ సెక్రటరీ లుఅశోక్ కుమార్, సర్వర్,డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసు, సూరి, చారి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పే రివిజన్ కోసం నిరసన కార్యక్రమం

### కార్మీక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

### పే రివిజన్ వెంటనే ప్రకటించాలి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** జనవరిలో స్ట్రైక్ నోటీస్ ఇచ్చి నెల రోజుల దాటిన యాజమాన్యం స్పందించకపోవడం గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని సిల్ యూనిట్ యన్.యమ్.డీ.సీ ప్రధాన గేట్ వద్ద వివిధ కార్మిక సంఘాలు నల్ల బ్యాడ్జీల ధరించి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పాల్వంచ యూనిట్ ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టియూసి నాయకులు అధ్యక్షుడు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బాణోత్ బాలు నాయక్, వైస్ ప్రెసిడెంట్ భద్రం, సెక్రటరీ అగరత్తయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం,లాలేంధర్,లక్ష్మణ్,మహిళా కార్మిక సంఘం నాయకురాల్లు రుక్యా,శీనమ్మ,సిఐటియూ నాయకులు ఉపేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో వెట్టి చాకిరి

### అడిగినందుకు వీరబాబును చితకబాదిన సెక్యూరిటీ ఆఫీసర్

### శ్రీనివాస్ తీరు మార్చుకోవాలి

### తీవ్రంగా ఖండించిన ఐఎఫ్టియు నాయకులు మంగీలాల్



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు సింగరేణి ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వీరబాబును యాజమాన్యం వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ఈ విషయంపై గార్డ్ ఇదేమి వెట్టి చాకిరీ అని సెక్యూరిటీ డ్యూటీ కాకుండా ఇతర పనులు చెప్పడం ఏమిటని అడిగినందుకు తనను సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ చితకబాదినట్లు బాధితుడు పేర్కొన్నారు.ఈ విషయం ఐఎఫ్టియు నాయకులు దృష్టికి రాగానే ఏరియా సెక్యూరిటీ అధికారిని ప్రశ్నించారు.మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ (ఏఎస్ఓ) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. గురువారం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో డ్యూటీకి భిన్నంగా వెట్టి చాకిరి పనులు చేపిస్తున్న క్రమంలో పి వీరభద్రం అనే కాంట్రాక్ట్ కార్మికుడికి గతంలో ఆపరేషన్ అయి ఉన్న పొట్టభాగం పగిలి రక్తం స్రావం సన్నివేశం అందరిని కలచి వేసింద న్నారు. సమాచారం తెలుసుకున్న ఐఎఫ్ టియు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ హుటవుటిగా సింగరేణి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని బాధిత సెక్యూరిటీ గార్డ్ వీరబాబుని పరామర్శించారు. వీరబాబుకు మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని సింగరేణి అధికారులను కోరారు.అతను కోలుకునే వరకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో అక్కడే ఉన్నప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ కష్టాలను ఏరియా సేఫ్టీ అధికారి వేదిస్తున్న తీరు చెప్పుకుని కన్నీరు మున్నీరయ్యారని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వీరబాబు కి పూర్తి ఆరోగ్యం కుదుట పడే వరకు పూర్తి ఏఎస్ఓ బాధ్యత వహించాలని, సెక్యూరిటీ గార్డుల పట్ల ఆయన తీరు మార్చుకోవాలని లేదంటే ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు రామ్ అవతార్, భరత్, వీరబాబు, సుధాకర్, రాజేష్, శ్రీకాంత్ జై నరసింహారావు గుత్తుల శ్రీను, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న- న్యాయమూర్తి జి. భానుమతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి జి. భానుమతి అన్నారు. గురువారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జి. భానుమతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మేలని, అలాంటిది ప్రతియేటా శివరాత్రి అనంతరం వనమా కాలనీలోని శివాలయంలో వందలాది మందికి అన్నదానం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్, వనమా కాలనీ శివాలయం కమిటీ బాధ్యులు ఏ. వి. రాఘవ, జె. రమణ, పావురాల ప్రసాద్, ఎం. సంతోష్, ఓంకారం వంశి వర్ధన్ రాజు, జడ్డు అప్పలనాయుడు, రౌతు చిమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శివరాత్రి జాతర ఉత్సవాలు




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన శివరాత్రి జాతర ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు హెూమాలు, పూర్ణాహుతి, ఆలయ బలిహరణము, ధ్వజ అవరోహణము, గ్రామ సేవ, పర్యంకోత్సవం, నిర్వహించారు. హెూమములో ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు సమిధులను సమర్పించి పూర్ణాహుతి చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరులో వైభవంగా త్రిశూల స్నానం జరిపించి జాతరలో త్రిశూల స్థానం ప్రాముఖ్యతను ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ సాయి శర్మ భక్తులకు వివరించారు. సాయంత్రం గ్రామంలో కన్నుల పండువగా గ్రామ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారికి తీరక పూలతో పూలాభి షేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు.

## ఆదివాసీలకు పౌష్టికాహారం, సరుకులు పంపిణీ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకొళ్ల సుధారాణి సరైన రవాణా సౌకర్యం కూడా లేని అటవీ ప్రాంతమైన అశ్వారావుపేట మండలం గుంటిమడుగు దగ్గర రమణక్కపేట కాలనీ ఆదివాసీలకు పౌష్టికాహారం, సరుకులు పంపిణీ చేశారు.గురువారం గ్రామానికి కాలినడక చేరుకొని గిరిజన గ్రామంలో పేదరికంతో బాధపడుతున్న 20 ఆదివాసి కుటుంబాలకు బియ్యం నిత్యావసరాలు అలాగే వారి పిల్లలు పేదరికం వల్ల పోషకాహార లోపం, ఐరన్ లోపంతో బాధపడకుండా పండ్లు, పల్లి ఉండలు, సున్ని ఉండలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె ఆదివాసీలకు ఆరోగ్య సలహాలు అందజేశారు.

## వాలిబాల్ కోచ్ శ్రీకాంత్కి ఆర్థిక సహాయ అందజేసిన సీఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలో గొందిగూడెం కొత్తూరు గ్రామంలోని తెల్లం శ్రీకాంత్ కి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ వాలీ బాల్ విభాగంలో బెంగుళూరులో నేషనల్ కోచ్గా సీటు సంపాదించిన తెల్లం శ్రీకాంత్ కోర్సు పూర్తి చేయుటకు ఆర్థిక స్తోమత లేదు అన్న విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న అశ్వాపురం సీఐ గూడా అశోక్ రెడ్డి రూ 5000 లు ఆర్థిక సహాయం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాయం సర్వేశ్వరరావు, కొమరం గంగరాజు, బెజ్జంకి వెంకటాచారి, చాప ప్రవీణ్ తదితరులుపాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో 91.48శాతం పోలింగ్ నమోదు

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**– అశ్వారావుపేటలో గురువారం జరిగిన ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ టీచర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గాను పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4గంటలకు ముగిసింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌లు పటిష్ట చర్యలు చేపట్టారు. అశ్వారావుపేట మండల పిఎస్ నెంబర్ 80 పరిధిలో మొత్తం 47 మంది ఓటర్లు ఉండగా అందులో 44 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 20 మంది పురుషులు, 24 మంది స్త్రీలు ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. దీంతో అశ్వారావుపేటలో 91.48శాతం పోలింగ్ నమోదు అయింది.

## బేతంపూడి పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బందులు

### ఉదయమేపాఠశాలఆవరణలోదర్శనమిస్తున్నమందు సీసాలు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)** – బేతంపూడి పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయానే విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయానికి మందు సీసాలు దర్శనమిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఊరిలో ఉండే, బడి, గుడి అనేవి సుస్థిర అభివృద్ధి కి , ప్రశాంతమైన జీవనానికి, మానసిక ప్రశాంతత కు నిలయాలు అన్నారు. గుడి కంటే బడినే గొప్పదని, అలాంటి ఊరి బడికి ,చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం తో, అసాంఘిక కార్యక్రమాలకు నిలయం గా కొంతమంది వాడుకుంటున్నారని అన్నా రు. ఉదయం స్కూల్ కు రాగానే, మందు బాటిల్ లు, సిగరెట్ పీకలు, గుట్కా పాకెట్లు, పేకాట కార్డులు లాంటివి తరగతి గదులు బయట దర్శనమిస్తున్నాయి అని తెలిపారు. ఇలాంటి చెడు సంఘటనలు చూసి, చదువుకునే పిల్లలు ఏం నేర్చుకుంటారనిఅన్నారు. ఎవరైతే ఇలాంటి పనులు చేస్తున్నారో దయచేసి, మీ పనికిమాలిన పనులు చేయడానికి స్కూల్ ఆవరణను వాడుకోవద్దని సవినయంగా కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.134 ఓట్లు ఉండగా 87మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు.117% నమోదయింది.

## నల్లగట్ల దిలీప్ కుమార్‌కు మాతృవియోగం

### పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ నల్లగట్ల దిలీప్ కుమార్‌కు మాతృ వియోగం కలిగింది. బుధవారం దిలీప్ మాతృమూర్తి సత్యదేవి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె భౌతిక కాయాన్ని వెంగన్నపాలెం వారి నివాసంలో ఉంచారు. సమాచారం తెలిసిన పలు రాజకీయ పార్టీల నాయకులు దిలీప్ నివాసానికి వెళ్లి సత్య దేవి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సత్యదేవి మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, భూక్యా సేవ్యా, కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, మోదుగు రామకృష్ణ,మాడుగుల నాగరాజు, ఇల్లంగి తిరపతి,బుడిపుడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కథల పోటీల్లో స్థానిక విద్యార్థి ప్రతిభ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**– తెలుగు తల్లి కెనడా, గడుగ్గాయి పిల్లల మాసపత్రిక వారు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల్లో అశ్వారావుపేటకు చెందిన బాలకథా రచయిత సిద్ధాంతపు సాత్విక్ కు ప్రత్యేక బహుమతి లభించింది. వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారి పిల్లల నుండి కెనడాకు చెందిన గడుగ్గాయి ప్రపంచ పిల్లల పత్రిక సంపాదకవర్గం వారు నిర్వహించిన ఈ కథల పోటీల్లో సాత్విక్ తాను వ్రాసిన "నిజాయితీ విలువ" కథను పంపించగా ఈ కథ ప్రత్యేక నగదు బహుమతికి ఎంపిక అయింది. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని మెయిల్ ద్వారా సాత్విక్‌కు పంపించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో తన కథకు బహుమతి రావడం పట్ల నిర్వాహకులకు, సంపాదకవర్గ సభ్యులు డా చదలవాడ ఉదయశ్రీ, బాలాంత్రపు లావణ్య, రాయవరపు లక్ష్మిలకు సాత్విక్ ధన్యవాదాలు తెలిపాడు. తన కుమారుడికి అంతర్జాతీయ బహుమతి లభించడం పట్ల ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపు ఖాయం




**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)** – నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు ఖాయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు.గురువారం టేకులపల్లిలో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలలో ఉపాధ్యాయుల, సిఆర్టీల, అధ్యాపకుల,లెక్చరర్ల సంక్షేమం కోసం , ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు .ఓటర్లందరు నమ్మకంతో ఓటు వేశారని,భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం, అధ్యాపక, ఉపాధ్యాయుల సంక్షేమ కోసం కృషి చేస్తారని అన్నారు. ఉద్యమ సంఘాలైన టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ నర్సిరెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేశారని,వారందరి నమ్మకాలను నిలబెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిషోర్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్,డి.హరి కుమార్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రామరాజు, రేపాకుల శ్రీనివాస్, ఎండి.మౌలానా, టి.బిక్షమయ్య, వి.కాంతారావు, గుమ్మడి కృష్ణవేణి, మంజీలాల్,బి.వీరన్న, కదుదుల వీరన్న, ఈసం నరసింహారావుతదితరులు పాల్గొన్నారు.

## విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలి

### పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)** – విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్ పిలుపునిచ్చారు.ఇల్లందు మండలం ధర్మపురంలో పివైఎల్ నిర్వహించిన వాలీబాల్ ఆటల పోటీలు బుధవారం సాయంత్రం విజయవంతంగా ముగిశాయి. ఈసందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో మోకాళ్ళ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.అశ్లీల సాహిత్యం, సినిమాలు, మద్యపానం,మత్తు పదార్థాలను పాలకులు యువతపై ప్రయోగించి పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సామాజిక స్పృహతో సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. వాలీబాల్ ప్రథమ బహుమతి వజ్జ వారిగుంపు,ద్వితీయ బహుమతి ఎర్రాయి గూడెం, తృతీయ బహుమతి మేడికుంట, చతుర్థ బహుమతి ధర్మాపురం గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు గొగ్గల రామచంద్రయ్య, రావూరి ఉపేందర్ రావు, గ్రామ పెద్దలు చింత ఎర్రయ్య, కిన్నెర బుచ్చయ్య, గొగ్గల లాలయ్య, బాలగాని శ్రీను, పివైఎల్ నాయకులు డి.సంపత్, కే.బాలకృష్ణ, కే.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కృషి

### ఆఫీసుల చుట్టూ తిరగడం రద్దు.. హాస్పిటల్ నుండే డైరెక్ట్ రిఫరల్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** – ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి మేరకు సింగరేణి కార్మికులకు రెఫరల్ సులభ తరమైందని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి లేక అతని బంధువుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ కోసం ఆఫీసుల చుట్టూ తిరగ వలసి వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏమీ లేకుండా డైరెక్ట్ గా కార్మికుని రిఫర్ చేసే విధానాన్ని ఐఎన్టియుసి కృషి వల్ల అమలుపరచడం జరిగిందన్నారు. ఉద్యోగి పనిచేసే చోట నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్లో పేషెంట్ పరిస్థితి విషమంగా మారి ప్రాణాలను సైతం కోల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని ఈ ఆధునిక కాలంలో కూడా ఇంకా పేపర్ల పై సంతకాలు పెట్టే పరిస్థితి మారాలని ఐఎన్ టియూసి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సింగరేణి సి ఎండీ, డైరెక్టర్లకు వివరించి విన్నవించారు. ఆయన కృషి కారణంగా ఎట్టకేలకు పేపర్లతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్ టియూసి పాటుపడుతుందని మరోసారి రుజువైందన్నారు. సింగరేణి ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న సమస్య ను ఈ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి సి,ఎండీ బలరాం నాయక్ , ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌లకు ఐఎన్‌టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడం ఏరియా ఉద్యోగస్తులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుళ్లూరు బ్రహ్మయ్య



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధనాలకన్నా అన్నదానం మహా గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.దాతలు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుముత్తినేని శ్రీనివాస్, వేములపల్లి రమేష్, బాగా మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

**ఎదురుదురుగా ఢీ కొన్న కార్లు**







**జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్)-** తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి పై గురువారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మండలంలోని వినోబానగర్ గ్రామ సమీపంలో కొత్తగూడెం నుంచి ఖమ్మం వెళుతున్న కారు, ఖమ్మం నుంచి సుజాతనగర్ వెళుతున్న క్రమంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి.రెండు వాహనాల్లోని వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి.ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు హుటాహుటిన అ ప్రాంతానికి చేరుకున్నారు. ప్రమాదంలొ గాయపడిన తిరుమలరావు,శ్రీనివాస్ అనే వ్యక్తులను 108 అంబులెన్స్ సహాయంతో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973 మరియు మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94% గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**మహిళల వేధింపులపై అవగాహన సదస్సు**

**పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం**

**జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. సేవాధికార సంస్థ ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు, వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సీడింగ్ క్యాంపు విజయవంతం చేయండి



**ఉపతపాల కార్యాలయ అధికారి ప్రభాకర్**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటుచేసి ఆధార్ సీడింగ్ క్యాంపును విజయవంతం చేయాలని అన్నపురెడ్డిపల్లి ఉపతపాల కార్యాలయ అధికారి ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా తపాలా కార్యాలయం (పోస్ట్ ఆఫీస్) ఆదేశానుసారం మండలంలోని ఉపాధి హామీ కూలీలు తపాలా కార్యాలయ ఖాతాకు సంబంధించి ఆధార్ సీడింగ్ చేపించుకోవాలన్నారు. పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు ఆధార్ సీడింగ్ చేపించుకోవడం వలన ఉపాధి హామీ కూలీల నగదు, ప్రభుత్వ సంక్షేమ నగదు, గ్యాస్ సబ్సిడీ, పిఎం కిసాన్ సంబంధించిన నగదు ఖాతాలో జమావటానికి సులభంతరం అవుతుందన్నారు.తపాలా కార్యాలయంలో ఖాతా లేనివారు నూతన ఖాతాలు తెరిచి ఖాతాదారుల అవ్వచ్చు అన్నారు. ఆధార్ సీడింగ్ వచ్చే ఖాతాదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, ఫోన్ తీసుకొని రావాలని సూచించారు. ఖాతాదారులు రూ 5, 10, 15 లక్షల ప్రమాదవశాత్తు భీమ, ఆరోగ్య భీమా చేసుకోవచ్చని తెలిపారు. మండల ప్రజలు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డా.జి.జయరాజు పదవీ విరమణ ఆత్మీయ సభ : సన్మానించిన ప్రముఖులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సింగరేణి భవన్ లో ఉద్యోగం చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు, ప్రజాకవి, ప్రకృతికవి, సినీగేయ రచయిత, కాళోజి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకారుడు, కొత్తగూడెం కార్మికఉద్యమనేత, డా. జి. జయరాజు పదవీ విరమణ ఆత్మీయ సభ హైదరాబాదులోని సింగరేణి భవన్ లో గురువారం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కొనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా సి. పి. ఐ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, కొత్తగూడెం లోని జయరాజు ప్రకృతి ఆశ్రమం కో ఆర్డినేటర్ జి. సుగుణా రావు, టి.వెంకన్న, అర్జునరావు, భాస్కర్ల జయరాజు దంపతులకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# డాన్స్‌లో అదరగొట్టిన కూసాన నౌమిక

### అభినందనలు తెలిపిన కుసాన వీరభద్రం దంపతులు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని రామాంజనేయ కాలనీ నందుగల బిల్డింగ్ బ్లాక్స్ హై స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో బాబు క్యాంప్ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం దంపతుల కుమారుడైన నరేంద్ర కుమార్ దంపతుల కుమార్తె నౌమిక డాన్స్ పర్ఫామెన్స్‌లో అదరగొట్టింది. విద్యార్థుల తల్లిదండ్రులకు డాన్స్ పర్ఫామెన్స్ ఆకట్టుకుంది. దానితోపాటు పాఠశాలలో బెస్ట్ స్టూడెంట్ అవార్డు కూడా గెలుచుకుంది. ఈ సందర్భంగా పాప తాతయ్య కూసాన వీరభద్రం దంపతులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేట్ క్వాలిటీ జియంగా మేకల కనకయ్య

### ఘనంగా సన్మానించిన1979-80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కూలీలైన్ హై స్కూల్ 1979 ,1980 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులలో మేకల కనకయ్య క్వాలిటీ జనరల్ మేనేజర్ గా సింగరేణిలో ప్రమోషన్ తీసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తోటి స్నేహితుడు ఎంత గొప్ప స్థాయికి ఎదగడం మాకు చాలా సంతోషంగా ఉందని ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా క్వాలిటీ జిఎం మేకల కనకయ్య జ్యోతి దంపతులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు, బాలిశెట్టి సుందర్ రాజు, సత్యనారాయణ, సూర్యనారాయణ, శంకర్ నారాయణ, గాజసలావుద్దీన్ ,రవి, డాంగే, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎమ్మెల్సీకి నూరుశాతం పోలింగ్

### ఎన్నికలకు సహకరించిన టీచర్లకు పోలింగ్ అధికారి అభినందనలు

### తాసిల్దార్ శకుంతల ఎంపీడీవో శ్రీను



**ఆళ్లపల్లి సూర్య(మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో గురువారం జరిగిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ మండలంలో నూరు శాతం పోలింగ్ జరిగిందని, టీచర్లు ఎంతో సహకరించాలని తాసిల్దార్ శకుంతల, ఎంపీడీవో ధీరావత్ శ్రీను, ఎంపీవో సీతారామరాజులు తెలిపారు. మండలంలో ఓటు వేసేందుకు స్థానికులుగా 15 మంది దరఖాస్తులను చేసుకోగా, 15 మందికి ఓటు హక్కు వచ్చిందని, అందులో 15 మంది టీచర్లు ఓటును వేయగా 100 శాతం పోలింగ్ అవడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహించేలా స్థానిక ఎస్ఐ రతీష్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ ఓటింగ్ కొరకు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఓటింగ్లో పాల్గొనే ఉపాధ్యాయులకు సహాయ సహకారాలను అందించారు. ఏదేమైనా మండల కేంద్రంలో 15 మంది టీచర్ల ఓటుకు, 15 మంది హాజరై తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవడం శుభపరిణామమని మండల అధికారులు కొనియాడారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : జీఎం కవితా నాయుడు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు పేర్కొన్నారు.గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్ లో మహిళా ఉద్యోగులు, సింగరేణి సేవా సెక్రటరీ, సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చ్ 8 వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించుటకు సింగరేణి సంస్థ ఏర్పాట్లను ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా హెడ్డాఫీస్‌లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ లో మార్చ్ 8న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులంద జేస్తామన్నారు. అదే విధంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులకు మార్చ్ 10 న కేసిఓఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా ఆటల పోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తామన్నారు.ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) .జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కె .ఉదయ్ కుమార్, మరియు మహిళా ఉద్యోగులు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్ , స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎం సి ఫాస్నేట్, సేవా సెక్రటరీ సుజాత, సేవా కొ–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

### సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం

### మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే

### సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు

### సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్ఛార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు శ్రీ సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# ట్రైబల్ మ్యూజియం పనులు త్వరగా పూర్తి చేయాలి







### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్) –** పర్యాటకులు సందర్శించడానికి ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సర్వ సుందరంగా వీక్షకులకు తన్మత్వయము చెందేలా ముస్తాబు చేస్తున్నందున దానికి సంబంధించిన పనులు మార్చి 10వ తేదీ నాటికి పూర్తి కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియం పరిసరాలలో ఏర్పాటు చేస్తున్న బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ,సందర్శకులకు వివిధ రకాల తినుబండారాల కొరకు సిద్ధం చేసిన పరిసరాలను బోటింగ్ సౌకర్యం కొరకు తయారుచేసిన చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా మార్చి 10వ తేదీ వరకు పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో కావలసిన వస్తువులు సమకూర్చాలని, అన్ని తెగలకు సంబంధించిన ఆచారా వ్యవహారాలు, కట్టుబాట్లు, సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి బుక్లెట్ తయారు చేయించాలని, పాతకాలపు ఇంటి లోపల బయట కోయ భాషలో స్వాగతం పలికే పెయింటింగ్ వేయించాలని, మ్యూజియం ప్రాంగణం పరిధి మొత్తం విద్యుత్ కాంతులతో ప్రతిబింబించే విధంగా విద్యుత్ లైట్లు అమర్చాలని అన్నారు. ఖాళీగా ఉన్న గోడల పైన గిరిజనులకు సంబంధించిన ఫ్యామిలీ ఫోటోలు చిత్రీకరించాలని, ఇంకా ఏమైనా పాతకాలపు గిరిజనుల వస్తువులు ఉంటే త్వరితగతిన సేకరించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయభాస్కర్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి పాల్గొన్నారు.

# ఎఫ్.పి.ఓ రైతులతో ఐటీడీఏ పీవో రాహుల్ ముఖాముఖి చర్చ





**ఐటిడిఏ ఆధ్వర్యంలోనే ఆదివాసీల అభివృద్ధికి సకల సౌకర్యాలు**

**పల్లె ప్రాంత గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆదివాసీల అభివృద్దే లక్ష్యంగా గిరిజన సమీకృత సంస్థ భద్రచలం ఐటీడీఏ కృషి చేస్తుందని, ఐటిడిఏ పీఓ బి. రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని రాయపాడు గ్రామ పంచాయతీలోని, రాయపాడు ఎఫ్పిఓ చైర్మన్ పెండకట్ల పాపారావు, వైస్ చైర్మన్ ఊకే ఎర్రయ్యల ఆధ్వర్యంలో చేసిన పనులను, ఇటీవల 2 హెచ్పి కారం మిల్లును క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలోని ప్రజలు, రైతులతో ముఖాముఖిగా సమావేశం నిర్వహించారు. అనంతరం వరి ప్రకృతి వ్యవసాయం, రైతులు వరి మొక్కను వెదజల్లే పద్ధతులను, ఏజెన్సీ గ్రామాల్లోని ఇప్పపువ్వు, ఇప్పపలుకు ఆయిల్ మిల్లు, ఆదివాసీలు గట్టుపై జామాయిల్ మొక్కలు నాటుట, కారం పొడి మిల్లుకు సంబంధించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐటిడిఏ పిఓ రాహుల్, రాయపాడు ఎఫ్పిఓ చైర్మన్, డైరెక్టర్లు, రైతులతో కలిసి సమిష్టిగా పనులన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐటిడిఏ పిఓ బి. రాహుల్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏజెన్సీలో గిరిజన ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి గిరిజన సమీకృత సంస్థ ఎంతో మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని గుర్తు చేశారు. మండలంలో రైతులు ఎఫ్పిఓ చైర్మన్, డైరెక్టర్లు రైతులు సమిష్టిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆదివాసీలు వెనుకబాటుకు గురికాకుండా ఐటీడీఏ సంస్థ ఆధ్వర్యంలో అవకాశాలన్నీ అందిపుచ్చుకోవాలని కోరారు. ఇటీవల కారం మిల్లుకు బదులుగా ఎక్కువ కెపాసిటీ మిల్లును మంజూరు చేపిస్తానని, ఇప్ప పలుకు సైతం ఆయిల్ ఆడించేందుకు మిల్లుకు ప్రత్యేకమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కొమ్మ తేనెకు రైతులు ప్రత్యేకంగా గ్రూపులుగా ఏర్పడి, ఉత్పత్తి చేసి అమ్మకాలతో అందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదే క్రమంలో రాయపాడు ఎఫ్పిఓ, డైరెక్టర్ల ఆధ్వర్యంలోని 15 మంది సభ్యులుగా చేరి, చెక్ డ్యాములు, కల్వర్టులు, గట్లపై మొక్కలు నాటే కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ఇటీవల సర్వే నిర్వహించిన ఏపీఓ ఉదయభాస్కర్ అధికారి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉదయభాస్కర్, ఎఫ్పిఓ చైర్మన్ పెండకట్ల పాపారావు, వైస్ చైర్మన్ ఊకే ఎర్రయ్య, డైరెక్టర్లు ఊకే నాగేశ్వరావు, శ్రీను, గుమ్మడి బుచ్చయ్య, ఊకే వెంకటమ్మ, పెండకట్ల విజయలక్ష్మి, రైతులు ఊకే విశ్వనాథం, పెండకట్ల ఎర్రయ్య, తాటి సత్యం, వాగబోయిన సమ్మయ్య, పెండకట్ల రమణ, రాంబాబు, పెండకట్ల సుధీర్, రాజెందర్, ఈసం రమేష్, పెండకట్ల వెంకటేశ్వర్లు, వాగబోయిన రాంబుబు, పెండకట్ల సరస్వతి, వాగబోయిన సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి మహాశివరాత్రి వేడుకలు







**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవములలో భాగంగా గురువారం చివరి రోజు మూలమంత్రహోమములు, జయాధిహోమము, మహాపూర్ణాహుతి, అనంతరం చూర్ణోత్సవము, వసంతోత్సవము, త్రిశూలస్నానములు, ధ్వజవరోహణము, తీర్థప్రసాద వినియోగము చేయబడినవి. అదేవిధంగా గురువారమును పురస్కరించుకొని శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ ఉత్సవములు ఖమ్మంకు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఋత్వికులచే, దేవస్థాన అర్చకులచే నిర్వహించబడుచున్నవి. సాయంత్రం 6 గంటలకు విఘ్నేశ్వరపూజ, పుష్పయాగ శయనోత్సవము, డోలోత్సవము అనంతరం దంపతి తాంబూలం తీర్థప్రసాద వినియోగంతో ఉత్సవములు ముగిసాయి.

# మహా కుంభమేళాలోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించిన "బరిగెల" కుటుంబ సభ్యులు



**కొత్తగూడెం:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభమేళ త్రివేణి సంగమం నందు మహాశివరాత్రీని పురస్కరించుకొని పుణ్య పవిత్ర స్నానం ఆచరించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు,మహిళ సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ, బరిగెల భూపేష్ కుమార్, బరిగెల ప్రవీణ్ కుమార్ శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్,బరిగెల పద్మలత సాయి వర్ధిని, బరిగెల స్వామి పద్మ, దివ్య అనంతరం వారణాసి జిల్లాలోని కాశి విశ్వేశ్వరుని సన్నిధిలో దివంగత సిపిఐ రాష్ట్ర నేత బరిగెల సాయిలు కి పింద ప్రధానం చేసి పవిత్ర స్నానం ఆచరించి శివయ్యను దర్శించుకున్నారు, ఆ తర్వాత అయోధ్య లో పవిత్ర స్నానం చేసి బాల రాముడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం లోని పంజాబ్ గడ్డ నివాసులు సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు గడ్డం ప్రసాద్ మల్లిక, అనిరుద్ సాయి, చింతల మల్లేష్ సుగుణ, రాకేష్, రాజ లక్ష్మి, రజిని,చింతల వరలక్ష్మి, ధనరాజ్ పావని, శివ, అఖిల,మండల మంజుల రేవంత్, పత్తి తరుణ్, గుర్రం నర్సమ్మ,వాకపల్లి శ్యామల పప్పీ రాధారపు రాధా, సోమేష్, సత్తిపండు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు దర్శనమిచ్చిన శివుడి కంఠభరణం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)** మండలపరిధిలోని తెలగ రామవరం లో బుధవారం శివరాత్రి పర్వ దిననా భక్తులకు ఆ శివుడి కంఠభరణం నాగరాజు దర్శనం ఇచ్చారు.ఆ నాగరాజు దర్శనాన్ని తండోపా తండాలుగా భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు.

# సైన్స్ నిరంతర సత్యాన్వేషణ



1928 ఫిబ్రవరి 28న సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని భారతదేశమంతటా ఘనంగా జరుపుకుంటాము. "సైన్స్ గురించి గొప్ప విషయము ఏమిటంటే మీరు దానిని నమ్మినా నమ్మకపోయినా అది నిజమే." నీల్ డిగ్రాస్సే టైసన్. సివి రామన్ గురించి సివి రామన్ పూర్తి పేరు చంద్రశేఖర వెంకటరామన్. 1888 నవంబర్ 7న మద్రాస్ ప్రెసిడెన్సి తిరుచినాపల్లి లో జన్మించారు. 1902 లో ప్రెసిడెన్సీ కళాశాలలో విద్యను అభ్యసించారు. 1904లో భౌతికశాస్త్రంలో బంగారు పతకం గెలుచుకున్నారు. 1924లో ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ,1929లో నైట్ బ్యాచిలర్,1957లో లెనిన్ శాంతి బహుమతి, 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి, 1954లో భారతరత్న మొదలగు అవార్డులు గెలుచుకున్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచమంతా ఇనుమడింపజేశారు.రామన్ ప్రభావం అంటఏకవర్ణ కాంతి వస్తువుపై పడి పరిచ్ఛేదనం చెందినప్పుడు బహిర్గత కాంతిలో ఎక్కువ తీవ్రత , తక్కువ తీవ్రత కలిగిన రేఖలు ఏర్పడతాయి. హెచ్చు తీవ్రత కలిగిన రేఖలను స్టోక్స్ రేఖలని, తక్కువ తీవ్రత కలిగిన రేఖలను వ్యతిరేక స్టోక్స్ రేఖలని అంటారు. ఇటువంటి దృగ్విషయాన్ని రామన్ ఫలితం అని అంటారు. ఇక్కడ జరిగే పరిచ్ఛేదనాన్ని రామన్ పరిచ్ఛేదనం లేదా రామన్ స్కేటరింగ్ అని అంటారు. ఈరోజునే రామన్స్ డే అని కూడా పిలుచుకుంటాము. శ్రీ సివి రామన్ సైన్స్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ, రామన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్థాపన, ధ్వని శాస్త్రాలపై పరిశోధన, స్ఫటికాల యొక్క ఆప్టిక్ లక్ష్యాలను అధ్యయనం చేయడం మొదలగు వాటిపై విశేష కృషి చేశారు. రామన్ ఎఫెక్ట్ ప్రత్యేక పరిమాణ వేలిముద్రల ఆవిష్కరణ ఫలితంగానే ఫోరెనిృక్ సైన్సెస్, మెటీరియల్ సైన్స్,. ఫార్మారంగం, అంతరిక్ష అన్వేషణ రంగంలో అద్భుత ఫలితాలను సాధిస్తున్నాము. 1930లో భౌతిక శాస్త్రంలో ఈ ఆవిష్కరణకే నోబెల్ బహుమతి లభించింది. ఇది భారతదేశం సైన్స్ రంగంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి. సర్ సివి రామన్ తో పాటు అనేక శాస్త్రజ్ఞులు సాధించిన విజయాలను గౌరవించాలనే ఉద్దేశంతో ( నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ) 1986లో ఫిబ్రవరి 28ను జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది..కేంద్ర ప్రభుత్వ ఆమోద ఫలితంగా దేశమంతా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, అనేక పరిశోధనా సంస్థలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1987 ఫిబ్రవరి 28న మొదటి సైన్స్ దినోత్సవం జరుపుకున్నాము. 2025 సంవత్సరాన్ని వికసిత్ భారత్ కోసం సైన్స్, మరియు ఇన్నోవే షనల్ గ్లోబల్ లీడర్షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత థీమ్ గా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యత. సైన్సు భవిష్యత్తుకు పునాది వంటిది. దీని ద్వారా మనం మెరుగైన ప్రపంచానికి పునాది వేస్తాం. సైన్సు ఒక సబ్జెక్టు మాత్రమే కాదు.విశ్వ రహస్యాలను ఛేదించి ప్రపంచాన్ని అర్థం చేసుకునే శాస్త్రం. నిజంగా సైన్స్ అభివృద్ధి చెందకపోతే మన ఈనాటి అభివృద్ధి ఒక ఊహకందని విషయంగా మిగిలిపోయేది. సైన్సు మానవాళి జీవన ప్రమాణాలను, శైలిని మారుస్తుంది.నూతన ఆవిష్కరణల ఫలితాలను వ్యాప్తి చేయుటకు ఉపకరిస్తుంది. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు, సత్యమార్గ అన్వేషణకు, అనుసరణకు ప్రాధాన్యత వివరిస్తుంది.జాతీయ సైన్స్ దినోత్సవ లక్ష్యాలు. మానవ సంక్షేమం కోసం ప్రజల దైనందిన జీవితాల్లో సైన్స్ ప్రాముఖ్యత వ్యాప్తి చేయడం,నూతన సాంకేతిక పరికరాల ఆవిష్కరణను అభివృద్ధి చేయడం, ప్రజల్లో ఉన్న విశ్వాసాలను నమ్మకాలను మార్గనిర్దేశనం ద్వారా శాస్త్రీయ పద్ధతిలో ఆవిష్కరింప చేసుకోవడం,సైన్స్ పురోగతిలో విద్యార్థులను నిమగ్నం చేయడం, ప్రేరణ కల్పించడం,హేతుబద్ధమైన మరియు ప్రశ్నించే విధానాన్ని ప్రోత్సహించడం, శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం,యువ శాస్త్రవేత్తలకు అవకాశాలు కల్పించడం, అంతర్జాతీయ సంఘీభావాన్ని ప్రోత్సహించడం, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొని స్థి రమైన ఆరోగ్యకర అభివృద్ధిని సాధించడం.

**- జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు**

దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో వర్క్ షాపులు, డాక్యుమెంటరీ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ఇంటర్ ఆక్టివ్ చర్చలు జరుపుకుంటారు. వివిధ రంగాలలో ప్రాజెక్టులు, పరిశోధనా పత్రాల సమర్పణ,ఇన్నోవేషన్ హాకతాన్లు, సైన్స్ ఎథిక్స్ పై విశేషమైనటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారు. వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డులు బహుకరించి సత్కరించుకుంటారు.

**ముగింపు**

సైన్స్ అనేది నిరంతర అన్వేషణా ప్రక్రియ. జాతీయ సైన్స్ దినోత్సవం శాస్త్రవేత్తల విజయాలను గుర్తించడంలో ఆనందాన్ని పొందే రోజు.యువ శాస్త్రవేత్తలను ఆకర్షించి ప్రోత్సహించడం, పరిశోధనా సంస్థలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందజేయడం,దాతృత్వ సంస్థలు భాగస్వామ్యం కావడం వల్ల పరిశోధనలు మరింత ముందుకెళ్లే అవకాశం ఏర్పడుతుంది. ఈ సత్యాన్వేషణ ఆవిష్కరణల సమిష్టి ప్రయాణంలో పరస్పరం సహకరించుకొని అపరిమిత అవకాశాలను సృష్టించుకుని మరింత మెరుగైన సౌకర్యాలను స్వీకరించే ప్రయత్నంలో ముందుకు వెళదాం. రాబోయే తరాలకు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి, సమస్య పరిష్కారాలను శక్తివంతం చేయడానికి మనం కంకణబద్ధమై, అంకిత భావంతో నిబద్ధతతో కృషి చేద్దాం.

# యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## – సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగం






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ సత్తుపల్లి వి ఎడిజె మేజిస్ట్రేట్ యం.శ్రీనివాస్ తీర్పును వెలువరించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్షిట్ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి యం.శ్రీనివాస్ గురువారం నిందితుడు బోల్లేడు నితిన్ (20) (సత్తుపల్లి) కు జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణాకర్, ప్రస్తుత సిఐ మత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్సై వెంకటేశ్ ను ఎపిపి అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవం

## -ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన జాతి బిడ్డలను మరువం

## -ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లముడి






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అసువులు బాసిన మాదిగ జాతి ముద్దుబిడ్డ ల సంస్కరణ దినోత్సవం ఆగస్టు 1న ప్రతి పల్లెలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమ పోరులో నిలబడి అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్కరణ సభ ఆగస్టు 1న ప్రతి పల్లెలో జరుపుకోవడం ఉద్యమ అమరవీరులకు జోహార్లు అర్పించడం మన బాధ్యత అన్నారు.మాదిగ అమరవీరులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి పల్లెలో మాదిగ అమరవీరుల సంస్కరణ సభలు నిర్వహించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరులను మరవం, మర్చిపోలేము అన్నారు.ప్రతి పల్లెలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు జాతి ప్రజలు యావత్తు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భక్తులకు అరటి పండ్లు టూత్ పేస్టులు పంపిణీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** వాసవి క్లబ్, శివాలయం స్ట్రీట్ (బ్రాహ్మణ బజారు), వారి ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 500 భక్తులకు అరటి పండ్లు, డాబర్ కంపెనీ వారి సహకారంతో, పుల్లఖండం సుమన్ వారి ఆధ్వర్యంలో 500 మందికి డాబర్ టూత్ పేస్టులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ మోహన్ దాస్, క్లబ్ అధ్యక్షులు సుగ్గల శ్రీహరి, కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, కోశాధికారి వల్లాల యుగంధర్, సిద్ధంశెట్టి శ్రీకాంత్, వెలంపల్లి సుబ్బారావు, సుగ్గల ఫణి కుమార్, సుగ్గల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శివ.. శివా.. ఎంత ఘోరం!

## పండుగపూట పుణ్యస్నానానికెళ్లి 8 మంది మృతి..

**హైదరాబాద్-సూర్య మేజర్ న్యూస్....**

రెండు తెలుగు రాష్ట్రాల్లో మహా శివరాత్రి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. అయితే ఈ పర్వదినం పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వేర్వేరు ప్రాంతాల్లో పుణ్యస్నానాలకు వెళ్లి ఎనిమిది మంది మృత్యువాతపడ్డారు. దీంతో మృతుల కుటుంబాల్లో అంతులేని విషాదం చోటుచేసుకుంది. వివరాల్లకెళ్తే..ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా తాడిపూడిలోని గోదావరిలో బుధవారం నాడు కొందరు విద్యార్థులు పుణ్యస్నానానికి వెళ్లారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు గోదావరిలో గల్లంతై చనిపోయారు. బుధవారం తెల్లవారుజామున 11 మంది స్నేహితులు కలిసి గోదావరిలో స్నానానికి వెళ్లగా.. నది లోతు తెలియకపోవడంతో వీరిలో ఐదుగురు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మృతులను పడాల దుర్గాప్రసాద్ (19), పడాల సాయి (19), తిరుమలశెట్టి పవన్ (17), ఏ పవన్ (19), జీ ఆకాశ్ (19)గా గుర్తించారు.మరో ఘటనలో శ్రీశైలం పాతాళగంగలో పుణ్యస్నానానికి వెళ్లిన తండ్రీకొడుకులు నీట మునిగి మృతి చెందారు.